# వాణి

సంపుటి 38 సంచిక 117 మే 2019

*పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి*



మనోజవం మారుత తుల్యవేగం జితేద్రియం బుద్ధిమతాం వరిష్టం ।

వాతాత్మజం వానరయూధ ముఖ్యం శ్రీరామదూతం శిరసా నమామి ॥

# విషయ సూచిక

సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి.............................................. 2

సెక్రెటరీ రిపోర్ట్ – రమేష్ మన్నె.............................................. 3

## శీర్షికలు

శ్రీరామనామ రసికుడు హనుమంతుడు– విజయమాధవి గొల్లపూడి..............................6

డా. రేమెళ్ళ అవధానులు - వేదాలు..............................................9

తానొకటి తలచిన - డి. కామేశ్వరి.............................................. 21

టెక్నాలజీ - శ్రీదేవి పెయ్యేటి.............................................. 25

చీకట్లో ఎంచక్కా - డా.  మూర్తి చెన్నప్రగడ.............................................. 27

అక్షరవిన్యాస - ఉమామహేశ్ శనగవరపు..............................................30

పాట నేర్చుకుందామా/పాడికుందామా..............................................32

సంగీతనాదామృతం - డా. పద్మ మల్లెల.............................................. 34

సామెతలు, పర్యాయపదాలు.............................................. 36

ఎవరి జాతకపిచ్చి వారిదే- చిట్టెన్ రాజు వంగూరి.............................................. 37

గుప్పిట్లో ఛందస్సు – శ్రీ పెయ్యేటి రంగారావు.............................................. 40

ప్రశ్నల ప్రయాణంలో ప్రగతికి మార్గాలు- అమరనాథ్జగర్లపూడి.............................................. 46

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |

# సంపాదకీయం

మే నెల తెలుగువారి వాహిని మాసపత్రికనువిలువైన విషయ సమాచారంతో మీకు అందిస్తున్నాము. ఎపుడెపుడా అని ఎదురు చూసిన సిడ్నీ తెలుగు అసోసియేషన్ ఉగాది సంబరాలు వైభవంగా ముగిసాయి. మరి ఈ వైశాఖమాసంలో మరో బృహత్ అవకాశం డా. రేమెళ్ళ అవధానుల గారి రాక, వేదశాస్త్రం, వేదగణితం, వేదాలకు సంబంధించి ఎన్నో విలువైన విషయాలు మనకు అందచేసి మన అందర్నీ సుసంపన్నులను చేయనున్నారు. వారు మన భావితరానికి అర్థం చేసుకోవడానికి ఆంగ్లంలో ఉపన్యాసాలు ఇవ్వనున్నారు.

వనితామండలి కేన్సర్ కౌన్సిల్ వారి సమావేశం కూడా ఈ జూన్ ఒకటవ తేదీ జరుగనుంది.

మరొక ముఖ్యవిషయం వాహినిమాసపత్రికకు చక్కని ప్రోత్సాహాన్ని అందిస్తున్న పాఠకులు, సాహితీపిపాసకులు, మన తెలుగు సాహిత్యం గురించి అచ్చమైన తెలుగులో సంభాషించుకోవడానికి గాను వాహిని తెలుగు సాహితీ సదస్సు జరుపనున్నాము. వివరాలకై వాహిని పేజీలు తిరగేయండి.

తెలుగుభాష తీయనైనది, పదునైనది. విషయజ్ఞానం, పదసంపద పెంచుకున్నకొలది ఆలోచనాపరిధి కూడా పెరుగుతుంది. మనకున్న తెలుగు మాధ్యమాలద్వారా తెలుగుభాషా వ్యాప్తికి ప్రతి ఒక్కరి వంతుగా కృషి చేద్దాము.

మీలోని ఆలోచనాతరంగాలకు ప్రతిరూపంగా కలం తీసి పదాలను పేర్చి మీ రచనలను వాహినికి పంపే ప్రయత్నం చేయండి. తెలుగుమాతృభాషగా మన వంతు కర్తవ్యంగా ఒక చిరు పుష్పం అందింస్తున్నామని భావించండి. భాష ఎల్లపుడూ నిరంతర జీవనదిలా, తెలుగు వాహినిలా ప్రవహిస్తూ ముందుకు సాగిపోవాలి.

ప్రస్తుతానికి మేనెల వాహిని విశేషాలు, కథలు, సాహిత్యంతో చక్కని కాలక్షేపం చేయగలరని భావిస్తూ.......

సదా మీ శ్రేయస్సును అభిలషించే

మీ శ్రేయోభిలాషి,

విజయ గొల్లపూడి 0438293687

vahini@sydneytelugu.org


## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: సతీష్ వరదరాజు
0408 469 758


వైస్ ప్రెసిడెంట్: శ్రీ మధు బైరెడ్డి
0425 209 397


సెక్రెటరీ: రమేష్ మన్నె
0401 507 409


ట్రేసరర్:మూర్తి ఓలేటి
0402 137 475


కమిటీ మెంబర్: నరసింహారావు పెద్దాడ
0456 226 000


కమిటీ మెంబర్: మోహన్ కుమార్ పరస్సు 0419 219 526


కమిటీ మెంబర్: హరిబాబు కొల్లూరి
0425 291 032

## సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్


శ్రీని పిల్లమర్రి
0452 025 666

## ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాథ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear respected STA members,

Welcome to the April edition of the Secretary's Report.

**26th Year STA Ugadi Celebrations**

Greetings and a huge thank you to the entire Telugu Community who made the 26th anniversary Ugadi celebrations on 14th of April 2019 a grand success. The event started at around 3.30pm and concluded at around 9:45pm as per schedule, the venue was fully packed with a record number of people more than 500. On behalf of STA EC, we thank STA founding members, past committees, current STA office bearers, all STA subcommittees, other Telugu community organisations, sponsors, volunteers, local talent, overseas guests and everyone involved in making this event very successful and memorable.

The venue was equipped with 500+ seating capacity, at one point venue was very full with colourful traditional Indian costumes. Our front row was filled with local and overseas guests. Local guests included NSW Minister for Education Hon Geoff Lee. Overseas chief guests included Sri Chandra Bose garu.

The back stage was managed by STA Volunteers. Masters of ceremony (MCs) for the event were our own STA Members and volunteers. The event started with lighting of the lamp, prayer song and followed by local and overseas performances. All local and overseas performances were very commendable, received appreciation and applauses from the audience. Our sincere thanks to all local participants, our Telugu Badi students, their teachers, choreographers, trainers and parents and all others involved.

As Expected our chief overseas guest Sri Chandra Bose garu stunned us with continuous entertainment for almost an hour. His performance included dialogues, songs and inspirational quotes along with overseas singers Mallikharjun and Gopika Purnima garu along with Partha Saradhi garu. On behalf of everyone, we thank all of our overseas guests.

Our STA president Sateesh Babu Varadaraju gari speech was well received by everyone; STA EC honoured all overseas guests with shawls, mementos and flower bouquets. EC also honoured all local artists with mementos.

Delicious dinner was provided by Swagath restaurant. We sincerely thank Vinay for their continuous support over the years.

We would like to take this opportunity once again and thank all of our sponsors for their generous support as it would be impossible to organise this event without them. Last but not least, we thank all of our volunteers who have been wonderful in offering every kind of support whenever needed.

## Upcoming Events

### Talks on Vedic Sciences:

Date: 10/05/2019- 14th May 2019, Time: 6:00pm – 10:00pm,

**Note:** Please check with Sri Murthy Pothukuchi garu on 0419 746 53 for more details.

**Vanita Mandali Event: Cancer fund rise event**
**01/06/2019**
**Venue: Don Moore Community Centre, Carlingford**

**VRK – Diet Talks**
**19/05/19**
**Venue: TBA**

**Vahini – Sahithi Sadassu**
**16/06/19**
**Venue: Toongabbie Scout Hall**

**Teluguvani Picnic**
**30/06/19**
**Venue: TBA**

**Please refer flyers inside for further details**

### Welcome to New Life Members April 2018

| TITLE | FIRST_NAME | *LAST_NAME* |
|---|---|---|
| Mrs | Manjusha | Peddada |
| Mr | Raj | Kuntumalla |
| Mrs | Samantha | Parasu |
| Mr | Raj | Peruri |
| Mr | Venkatesh | Boppana |

Best Regards,

Ramesh Manne

Secretary, Sydney Telugu Association Inc.

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

❖❖❖❖❖

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

# శ్రీరామనామ రసికుడు హనుమంతుడు

సేకరణ - విజయమాధవి గొల్లపూడి



హనుమంతుడు తన విశేషకాలాన్ని రామనామ సంకీర్తనయందే లగ్నం చేస్తాడు. నామసంకీర్తనమాత్రం చేతనే ప్రేమోన్మత్తుడౌతుంటాడు. అతని నేత్రకమలాలనుండి ప్రేమాశ్రువులు జలజల రాలుతుంటాయి. సుదీప్త రూపంలో అతని శరీరము రోమాంచితమౌతుంది. శ్రీ హనుమత్సంహితోక్త నిమ్న లిఖిత శ్లోకములందు, హనుమంతుడు తన రసనేంద్రియమునకీ విధముగా ఆదేశించినాడు.

శ్లో॥ "హే జిహ్వే జానకీజానే ర్నామం మాధుర్య మండితం
భజస్వ సతతం ప్రేమ్నా చ ద్వాంఛాసహితం స్వతం॥
జిహ్వే శ్రీరామ సంస్మరణే విలంబం కురుషేలా షేకథం
వృథాయాసాది తే కించి ద్వినా శ్రీరామసుందరం ॥

శ్లో॥ ఆసీనోవా శయనోవా త్విష్ఠన్వా యత్రకుత్రవా
శ్రీరామనామ సంస్మృత్య యాతితస్మరణం పదం

తా॥ ఓ రసనేంద్రియమా! నీవు శుభములు కోరుచున్న యెడల శ్రీ జానకీపతియొక్క మధురాతి మధుర శ్రీరామ నామమును సతతమును ప్రేమపురస్సరముగా స్మరించు చుండుము. ఓ రసనేంద్రియమా! రామనామోచ్చారణకై ఎందులకు ఆలసించుచున్నావు? మధుర మనోహర శ్రీరామ నామోచ్చారణ రహితముగ క్షణకాలము కూడ వ్యర్థము చేయరాదు.
పరున్నా, నిలబడియున్నా, ఏ దశయందైనా శ్రీరామ నామస్మరణ చేయుచూ
పరమపదాన్ని పొందుతాను.

శ్రీరామ నామమును హనుమంతుడు తన జీవన సర్వస్వముగ భావించాడు.

శ్లో॥ కేవలం రామనామైవ సదా మ జ్జీవనంమునే

సత్యం వదామి సర్వస్వం ఇదమేకం సదా మమ॥

మునీ! ఏకమాత్రమైన శ్రీరామనామమే నా జీవనము. సదా శ్రీరామనామమే నాకు ఏకమాత్రమైన సర్వస్వమై యున్నది. హనుమంతుడు విశ్వసనీయమగు తన హృదయమందు రామనామమునే పరమతత్వముగ స్వీకరించెను. ఇతరేతరములైన సాధనములు అతని దృష్టిలో అత్యల్పములు. ఆదినారాయణమందలి సేతుబంధన ప్రకరణమందు హనుమంతుడు నలనీలురకు శ్రీరామ నామమునుపదేశించుచు.....

శ్లో॥ ఏకతః సకలామంత్రా ఏకతో జ్ఞానకోటయః

ఏకతో రామనామస్యా దదపిశ్యా న్నవైసమం

దేశకాల క్రియజ్ఞానా దన పే క్ష్యః స్వరూపతః

అనంతకోటిఫలదో రామమంత్రో జగత్పతేః ॥

త్రాసుయందలి ఒక సిబ్బెయందు సమస్త మహామంత్రములనూ, అనంతకోటి జ్ఞానధ్యానాది ఫలములనూ ఉంచి - రెండవదానియందు కేవల శ్రీరామ నామమును మాత్రముంచినచో అవన్నీ కలసియు దీనితో సరితూగవు.

శ్రీరామనామారాధనయందు దేశకాలాది పవిత్రతలు అనుష్ఠానాది క్రియలు, జ్ఞానాదులు అవసరము లేదు. శ్రీరామనామ మంత్రోచ్చారణ మాత్రము చేతనే అనంతకోటి ఫలములు లభించును.

శ్రీరామనామ భజనమందలి విలక్షణమే మన 'తుమిరి పవనసుత పావననామ, అపనేబసకరి రాకేవు రామో'.

సర్వతంత్ర స్వతంత్రుడూ సర్వేశ్వరుడూనై పరమ ప్రభువును కూడ స్వవశము చేసికొనగల శ్రీరామనామ కీర్తనతో సమమైన అన్యసాధన మరేమి గలదు?

స్నేహపూర్వకముగ శ్రీరామనామమును జపించువారి ఎడల హనుమంతుడు ప్రసన్నత గలిగియుండును. అట్టి వారికి తాను కల్పవృక్షమై సమస్త మనోరథములను సఫలమొనర్చును.

శ్లో॥ యే జపంతి సదాస్నేహ న్నామం మాంగల్య కారణం

శ్రీమతో రామచంద్రస్య కృపాళో మమ స్వామినః


తేషా మర్థే సదా విప్ర ప్రదాతాహం ప్రయత్నతః

దదామి వాంఛితంనిత్యం సర్వదా సౌఖ్యముత్తమం॥

విప్రవర్యా! నా స్వామియు, దయాసాగరుడు, శ్రీమంతుడునైన శ్రీరామచంద్రుని మంగళకర నామమును ఏ మానవులు సదా ప్రేమపూర్వకముగ జపింతురో వారి సమస్తమైన కోరికలను నేను అనుక్షణము ప్రయత్నపూర్వకముగ నెరవేర్చుచు, ఉత్తమసుఖములను ప్రసాదింతును.

ఈ రీతిగ హనుమంతుడు నామకీర్తనయందు సదా జాగరూకుడై యుండును. కీర్తన ప్రియులందరినీ సదా రక్షించుచు అతడు సహకరించుచుండును.

❖❖❖❖❖



**Please note change of venue due to popular demand to accommodate more people**

## Talks on Vedic Sciences

**From 10-May-2019 to 14-May-2019.**

*The word Veda means Knowledge.*

The Vedas, the undisputed sacred texts of Hinduism, are a compendium of ancient knowledge that deals with every subject including demystifying the divine.

We are proud to bring to you a series of inspiring and intellectually stimulating talks on Vedic Sciences in **English** by an eminent scientist and Vedic scholar,

**Vachaspati, Samskrita Mitra, Samskrita Seva Vrati,**

## Dr. RVSS Avadhanulu

M.Sc. (Nuclear Physics), M.A (Sanskrit), Ph.D. (Sanskrit), M.A (Astro Science), Ph.D. (Astro Science), D. Litt (Hon)

| Date *(Note timings carefully)* | Venue | Talks in English |
|---|---|---|
| Fri May 10, 6:30-10:30pm | SSPS | Message of Vedas & Upanishads<br>*Will bring out certain concepts in Vedas in a manner that a modern mind can appreciate.* |
| Sat May 11, 6:30-10:30pm | SSPS | Rig Veda<br>*"Knowledge of the Hymns of Praise"* |
| Sun May 12, 6:30-10:30pm | SSPS | Yajur Veda<br>*"Knowledge of the Sacrificial formulas"* |
| Mon May 13, 6:30-10:30pm | SSPS | Sama Veda<br>*"Knowledge of the Melodies"* |
| Tue May 14, 6:30-10:30pm | SSPS | Atharva Veda<br>*"Knowledge of the Magic formulas"* |

**SSPS**: Strathfield South Public School (School Assembly/Function Hall)
457 Liverpool Rd, Strathfield South 2135 (Entrance via Telopea Ave)

**Donation:** **$100** (your family can attend all lectures)
**Non donors entry:** **$15** per adult per lecture

*Books and CDs on Vedic topics will be available for CASH purchase at the venues* ☺

**Please contact to support us financially in these events. We appreciate your support**

Coffee / tea & vegetarian dinner will be provided before talks start at 7:30pm

**Another presentation by Sydney Telugu Association** | www.sydneytelugu.org

**Murthy Potukuchi 0419 746 534 | Mallik Rachakonda 0402 169 963 | Rama Noti 0418 280 152**



# Article on Dr.R.V.S.S .Avadhanulu in Eenadu

## 'వేదాల్లో అన్నీ ఉన్నాయిష' కాదు.. ఉన్నాయి!

బారతీయ బాషలను కంప్యూటరైజ్ చేసిన మొట్టమొదటి కంప్యూటర్ మేదావి ఆయన. వేదాలను కంప్యూటరైజ్ చేసిన మొదటి బారతీయుడూ ఆయనే. 'వేదాల్లో అన్నీ ఉన్నాయిష' అన్న వెటకారపు మాట ఆయన్ను వేదాల పరిశోదనకు పురికొల్పింది. ఆ పరిశోదనలతో... వేదాల్లో నిజంగానే అన్నీ ఉన్నాయని నిరూపించారు. ఆయనే డాక్టర్ రేమెళ్ల అవదానులు. 'అంతరించిపో తున్న వేదాలను కొంతైనా పరిరక్షించినందుకు సంతోషంగా ఉంది' అంటారాయన. నిజం చెప్పాలంటే ఆయన జీవితమంతా వేదశోదనే. ఆ పరిశోదన గురించి ఆయన మాటల్లోనే...



రుగ్, యజుర్, సామ, అదర్వణవేదాల్లో మొత్తం 1131 శాఖలుండేవి. కానీ, రుగ్వేదంలో 2, యజుర్వేదంలో 6, సామవేదంలో 3, అదర్వణవేదంలో రెండు శాఖలు... అంటే 13 శాఖలే ఇప్పుడు లబిస్తున్నాయి. ఇందులో అద్యయనం జరుగుతున్నవి ఏడు శాఖలే. కేవలం వేదాలేకాదు... మన ప్రాచీన గ్రందాలూ ఇప్పుడు దొరకడంలేదు.

'వేదాల్లో అన్నీ ఉన్నాయిష' అని వెటకారంగా అనుకునేవాళ్లకు ఇదేమంత ఉపద్రవంలా అనిపించకపోవచ్చు. అలాంటివాళ్లంతా కొన్ని నిజాలు తెలుసుకోవాలి.

యజుర్వేద సంహితలో... పది టు ద పవర్ ఆవ్ 19 వరకూ అంకెల ప్రస్తావన ఉంది. దీన్ని 'లోక' అని పిలుస్తారు. వాల్మీకి రామాయణంలో ఏకంగా మహౌఘ అంటే... పది టు ద పవర్ ఆవ్ 62 ప్రస్తావన ఉంది.

లంబకోణ త్రిభుజానికి సంబంధించి పైథాగరస్ కనిపెట్టాడని మనమంతా చెప్పుకునే సిద్ధాంతం బౌధాయన శుల్బ సూత్రాల్లో ఉంది.

గణితశాస్త్రంలో మనం తరచూ వాడే 'ఇన్ఫినిటీ' గురించి 'పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదచ్యతే...' శ్లోకంలో ఎప్పుడో చెప్పేశారు మన పెద్దలు.

హైడ్రోజన్ ఐసోటోపుల ప్రస్తావన కృష్ణ యజుర్వేదంలో కనిపిస్తుంది.

'ఏకతాయ స్వాహా ద్వితాయ స్వాహా త్రితాయ స్వాహా'... ఇందులో ద్వితా అనే పదాన్నే డ్యుటీరియమ్‌గానూ, అలాగే త్రితా అనే పదాన్నే ట్రిటియమ్‌గానూ మార్చినట్టు అర్థమవుతుంది.

త్రికోణమితిని మనవాళ్లు ఎప్పుడో కనుక్కొన్నారు. ఆర్యభట్ట, వరాహమిహిరుడు వంటివాళ్లు సైన్, కాస్ విలువలనూ చెప్పారు.

స్టీమ్ అనే పదం పాణిని రచించిన అష్టాధ్యాయిలో కనిపిస్తుంది. 'స్టీమ ఆర్ద్రీభావే' అంటే... ఆవిరవడం అని చెప్పారు.

గురుత్వాకర్షణ శక్తిని న్యూటన్ కంటే ముందు 12వ శతాబ్దానికి చెందిన భాస్క రాచార్యుడు తన సిద్ధాంత శిరోమణిలో భూమ్యాకర్షణ సిద్ధాంతంగా చెప్పాడు. భౌతిక, రసాయన, వైద్య వైమానిక... ఇలా ఏ శాస్త్రం తీసుకున్నా తత్సంబంధ సమాచారం మన వేదాల్లో కనిపిస్తుంది. మనకు లభ్యమవుతున్న వాటిలోనే ఇంత సమాచారం ఉంటే అంతరించిపోయినవాటిలో ఇంకెంత ఉండి ఉండాలి? !

ఇదంతా చదివాక చాలామంది ఆలోచనల్లో పడతారు. కానీ, ఇప్పటికే జరగాల్సిన ఘోరం జరిగిపోయింది. ఉన్నవాటినైనా కాపాడుకోవాలి. నేనూ అదే చేశాను... చేస్తున్నాను.




## అదే మొదటిమెట్టు

మంత్రాలమీద అవగాహన ఉండేది. కాకపోతే, నా లక్ష్యం వేరేగా ఉంది. 1969లో నేను పరమాణు భౌతికశాస్త్రం(ఎలక్ట్రానిక్స్)లో ఎమ్మెస్సీ చేశాను. అప్పుడే మనదేశంలో కంప్యూటర్ కోర్సుకు సంబంధించిన మొట్టమొదటి ప్రకటన ఓ ప్రైవేటు కంపెనీ నుంచి వెలువడింది. నేను అందులో చేరి డిప్లొమా పూర్తిచేశాను. తరవాత రాజోలు డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్‌గా ఉద్యోగం వచ్చింది. రోజూ డ్యూటీ అయిపోయాక ఖాళీగా ఉండటం ఇష్టంలేక పక్కనే ఉన్న వేదపాఠశాలకు వెళ్లి వేదం నేర్చుకునేవాణ్ణి. అది పూర్తికాకుండానే హైదరాబాద్‌లోని ఈసీఐఎల్‌లో టెక్నికల్ ఆఫీసర్‌గా ఉద్యోగం రావడంతో 1971లో హైదరాబాద్ వచ్చేశాను. మనదేశంలో మొట్టమొదటి కంప్యూటర్ తయారీ కంపెనీ ఈసీఐఎల్. అక్కడ శిక్షణ సమయంలో కొన్ని పుస్తకాలు చదువుతుంటే ఎ ప్లస్ బి హోల్ స్క్వేర్ చరిత్ర కనిపించింది. దాన్ని భారతీయులు మూడువేల ఏళ్లకిందటే కనుక్కొన్నారట. ఆ విషయం చదివాక మన ప్రాచీన గ్రంథాలపై ఆసక్తి పెరిగింది.

తెలుగును కంప్యూటర్లోకి...


ఈసీఐఎల్‌లో ఎనిమిదేళ్లు పనిచేశాను. అక్కడ కూడా ఉద్యోగం అయిపోయాక వేదం నేర్పుతునేవాణ్ణి. అప్పటికి ఏ బారతీయ బాషనూ కంప్యూటరీకరించలేదు. అప్పుడు మాకు తెలుగును కంప్యూటరీకరించాలన్న ఆలోచన వచ్చింది. అందుకోసం నేనూ మా స్నేహితులమూ ఆరునెలలపాటు శ్రమించాం. తెలుగు అక్షరాలను కంప్యూటర్లో పెట్టాం. అలా 1976లో మనదేశంలో కంప్యూటర్లోకి వచ్చిన మొదటి దేశబాష తెలుగే. అప్పట్లో అదికార బాషా సంమం అధ్యక్షుడిగా ఉన్న వావిలాల గోపాలకృష్ణయ్యగారికి ఈ విషయం తెలిసి మా ఆఫీసుకు వచ్చి నన్ను అబినందించారు. నా పనిని కొనసాగించమన్నారు. కానీ, ఆఫీసులో ప్రోత్సహించకపోవడంతో దాన్ని పక్కనపెట్టేశా.

అప్పటికే ఈ వార్త అన్ని వార్తాపత్రికల్లోనూ వచ్చి సంచలనమైంది. ఈ విషయం పార్లమెంటు వరకూ వెళ్లింది. కంప్యూటర్లోకి తెలుగు వచ్చినప్పుడు దేశబాష అయిన హిందీ ఎందుకు రాదూ అనుకుని ఎంపీలు మా పైఅదికారికి లేఖ రాశారు. దాంతో ఆయన ఆ ప్రాజెక్టును చేయమని చెప్పారు. మళ్లీ మేమంతా కూర్చుని హిందీ అక్షరాలు వచ్చేలా చేశాం. పార్లమెంటరీ కమిటీ మా పనితీరుతో సంతృప్తిచెంది ఈ ప్రాజెక్టును ఇంకా అబివృద్ధి చేయాల్సిందిగా కోరింది. 1978లో 'బారతీయ బాషల కంప్యూటరీకరణ' అనే అంశంమీద ఢిల్లీలో సదస్సు నిర్వహించాం. ఆ తరవాత ఎంతో జరగాల్సింది. కానీ, ఎవ్వరూ ప్రోత్సహించకపోవడంతో మా పరిశోదనలకు బ్రేక్ పడింది.

మాగర్భంలో

ఎన్ని నీళ్లున్నాయో చెప్పే సాఫ్ట్‌వేర్ తయారుచేశాం. మేం రాసిన పేపర్లను 150 దేశాలవాళ్లు వాడుకున్నారు. తరవాత జేఎన్‌టీయూలో ప్రొఫెసర్‌గా ఓ ఏడాది పనిచేశాను.

అప్పుడే... నిమ్స్ డైరెక్టర్‌గా ఉన్న కాకర్ల సుబ్బారావుగారితో పరిచయం ఏర్పడింది. అప్పుడాయన నిమ్స్‌ని కంప్యూటరీకరించమని అడిగారు. నాకు సీనియర్ ప్రొఫెసర్ హోదా ఇచ్చి కంప్యూటర్ విబాగాదిపతిగా తీసుకున్నారు. అక్కడ 18 ఏళ్లు పనిచేశాను.




**వేదాలను కంప్యూటర్లోకి..**

నిమ్స్‌లో పనిచేస్తున్నప్పుడే... 1991లో గోదావరి పుష్కరాలు జరుగుతుంటే అక్కడకు వెళ్లాను. అక్కడ తిరుమల తిరుపతి దేవస్థానం వాళ్లు ప్రచురించిన పుస్తకాలు కొని చదివాను. అందులో వేదాల గురించి... మొత్తం 1131 శాఖలకు 7 శాఖలే మిగిలాయని చదివి ఆశ్చర్యపోయాను. ఇవన్నీ గడిచిన వెయ్యేళ్లలో పోయాయని తెలిసింది. అంటే... మిగిలిన ఏడు శాఖలూ అంతరించిపోవడానికి అట్టే సమయం పట్టదని అర్థమైపోయింది. ఏం చేయాలా అని ఆలోచించాను. వేదాలను రికార్డింగ్ చేసేస్తే తాత్కాలికంగా వాటిని కాపాడుకోవచ్చని అనిపించింది. నేను యజుర్వేదం నేర్చుకున్నాను. కానీ, రుగ్వేదం మరీ ప్రమాదంలో ఉందని తెలిసి... దాన్ని తెలిసినవాళ్లకోసం అన్వేషణ మొదలుపెట్టాను. మహారాష్ట్రలో ఒకాయన ఉన్నారని తెలిసి, ఆయన్ను కుటుంబ సమేతంగా తీసుకొచ్చి పోషణ బాధ్యత తీసుకున్నా. అలా 1992లో వేదాల రికార్డింగ్ మొదలుపెట్టాను.

అదే సమయానికి తితిదేవాళ్లు అఖిల భారత వేదశాస్త్ర సమ్మేళనం నిర్వహించారు. దానికి అప్పటి ఉపరాష్ట్రపతి శంకర్‌దయాళ్‌శర్మ వస్తున్నారనీ, నన్ను వేదాల మీద ఒక ప్రదర్శన ఇవ్వమనీ తితిదేవాళ్లు అడిగారు. నేను నమకంలోని మూడు మంత్రాలనూ, వాటి అర్థాలనూ 'సి' లాంగ్వేజ్ సాయంతో కంప్యూటర్లో పెట్టాను. ఇది తెలుసుకుని శర్మగారు చాలా సంతోషించారు. నాకు పదినిమిషాల సమయమే ఇచ్చినా 45 నిమిషాలు మాట్లాడారు. 'ప్రపంచంలో మొదటిసారి వేదాలను కంప్యూటర్లో పెట్టారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయండి' అని మెచ్చుకున్నారు.

వేదాలను కంప్యూటర్లో పెట్టాలంటే ముందుగా నాకో కంప్యూటర్ కావాలి. అప్పట్లో కంప్యూటర్ చాలా ఖరీదు. నాకు కొనే స్తోమత లేదు. ఏం చేయాలా అని ఆలోచిస్తుంటే ఆ దేవుడే మార్గం చూపించాడు. సోమయాజులుగారని నాకు బాగా తెలిసిన వ్యక్తి. ఆయనకు కంప్యూటర్ గురించి చెబితే ఆయన నన్ను అశ్వినీ హెయిర్ ఆయిల్ అధినేత సుబ్బారావుగారింటికి తీసుకెళ్లారు. అడిగిన వెంటనే ఆయన రూ.1.20 లక్షలు మాకు ఉచితంగా ఇచ్చారు. వాటితో అత్యాధునిక కంప్యూటర్ కొన్నాను.

కొందరు కుర్రాళ్లను తీసుకొచ్చి డాటాఎంట్రీ పని ఇచ్చాను. నా జీతంలోంచే వాళ్లకు జీతాలు ఇచ్చేవాణ్ణి. కానీ, పని ఎక్కువ ఉండటంతో ఎక్కువమందిని చేర్చుకోవాలనుకున్నాం. కానీ, వాళ్లకు జీతాలివ్వడానికి నా దగ్గర డబ్బులేదు. ఇంతలో... ఒక ట్రస్టును ఏర్పాటుచేస్తే, విరాళాలు సేకరించవచ్చని ఎవరో చెబితే... 1994 డిసెంబరులో హైదరాబాద్‌లో శ్రీ వేదభారతి ట్రస్టును (వెబ్‌సైట్: Shrivedabharathi.org ఫోన్: 9849459316) ఏర్పాటుచేశాను. అప్పటికి పని ఎక్కువగా ఉండటంతో నేనూ రాత్రుళ్లు పనిచేసేవాణ్ణి. ఆ సమయంలోనే నాకు సైన్సు, లెక్కలు, వైద్యం, అంతరిక్ష శాస్త్రం... ఇవన్నీ వేదాల్లో కనిపించడం ప్రారంభించాయి. ఆ స్ఫూర్తితో పనిని మరింత వేగవంతం చేశాను. 1995 నాటికి వేదాలకు అనుక్రమణికలు రాశాను. ఈ విషయాన్ని అప్పటి రాష్ట్రపతి శంకర్‌దయాళ్ శర్మకు లేఖ రాస్తే ఆయన రాష్ట్రపతిభవన్‌కి ఆహ్వానించారు. యజుర్వేదానికి చెందిన 7 అనుక్రమణికలను కంప్యూటరీకరించి దేశంలోనే మొట్టమొదటిసారి మల్టీమీడియాలో ఆయనకు చూపించాను. ఆయన చాలా సంతోషించారు. 2000 నాటికి రుగ్వేదాన్ని సీడీల్లో పొందుపరచగలిగాను. వాటిని అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజపేయి ఆవిష్కరించారు. 'మా చిరకాల స్వప్నం నేటికి సాకారమైంది' అని ఆయన ప్రశంసించారు.

శాస్త్రాలూ నేర్చుకున్నా

అప్పట్లో బెంగళూరులో ఓ వైదిక సదస్సు ఉంటే అందులో పాల్గొనడానికి వెళ్లాను. అప్పుడు ఒకాయన... 'మీకు సంస్కృతంలో క్వాలిఫికేషన్ ఉందా, మీరు ఏ శాస్త్రం నేర్చుకున్నారు?' అన్నారు. నాకు శాస్త్రాలేవీ రావు అంటే... 'అయితే మీరు ఇందులో మాట్లాడటానికి అనర్హులు' అన్నారు. దాంతో, ఏదైనా శాస్త్రం నేర్చుకోవాలన్న పట్టుదల కలిగింది. మా బాబాయి సూర్యప్రకాశశాస్త్రిగారని గొప్ప వేదపండితుడు. ఆయన రాజమండ్రి ఓరియంటల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గానూ చేశారు. ఆయన దగ్గర మీమాంస శాస్త్రం నేర్చుకున్నాను.

ఆ తరవాత ఎమ్మే సంస్కృతం, జ్యోతిషం చేశాను. 'వేదాల్లో సైన్సు', 'భూకంపాలు - జ్యోతిషం' అనే అంశాలమీద పీహెచ్‌డీలు చేశాను. మరోపక్క వేదగణితం, వైదిక విజ్ఞానం అంశాలమీద టీవీఛానళ్లలో కార్యక్రమాలూ చేయడం మొదలుపెట్టాను.

నేను చేసిన బహుభాషా మల్టీమీడియా వేదిక్ డేటాబేస్ డిజైన్‌కి భారత ప్రభుత్వం పేటెంట్ హక్కును ఇచ్చి, నన్ను 'సంస్కృత మిత్ర' బిరుదుతో సత్కరించింది.

* * *

వేదభారతి ట్రస్టు ద్వారా ఇప్పటివరకూ 700 గంటల రికార్డింగ్ పూర్తయింది. దీన్ని 200కుపైగా ఆడియో, మల్టీమీడియా సీడీల రూపంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాం. ఇంకా మిగిలిన వేద శబ్దాన్ని రికార్డింగ్ చేస్తే సుమారు 2500 గంటలు రావచ్చు.

కానీ, ఇందుకు నా ఒక్కడి స్తోమతా సరిపోదు. వదాన్యులు ముందుకువస్తే ఈ కార్యక్రమం పూర్తికావడం పెద్ద కష్టమేం కాదు. అదే జరిగితే... మన వేద విజ్ఞానాన్ని పరిరక్షించుకున్నవాళ్లమవుతాం.

# వేద విజ్ఞానం



వేద విజ్ఞానాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు 'వేదశాస్త్రాల సంక్షిప్త పరిచయం', 'వేదగణితం', 'రామాయణ, భారత, భాగవతాల్లో జ్యోతిశ్శాస్త్ర విశేషాలు', 'సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్ వేదాస్ అండ్ శాస్త్రాస్' అనే పుస్తకాలు రాశాను. కళానిధి సత్య నారాయణమూర్తి గారి సహకారంతో ఉపనిషద్ రత్నావళి పుస్తకాలు, 'ఉపనిషత్తుల సంక్షిప్త పరిచయం' వెలువరించా.

*- రామవుల రంజిత్‌కుమార్, ఈజేఎస్*

❖❖❖❖❖







❖❖❖❖❖

**VANITHA MANDALI** IS INVITING YOU ALL FOR
**HAWAIIAN SUMMER IN WINTER**
COME ALONG WITH FAMILY AND FRIENDS TO ENJOY THE FUN FILLED EVENING. DONATE GENEROUSLY FOR A WORTHY CAUSE.
THE MORE THE MERRIER

# I'm doing something great for

**PROGRAM HIGHLIGHTS:**
**CULTURAL:** ZUMBA, DANCES BY MEN, WOMEN & KIDS, SONGS, GUEST SPEAKERS, SURPRISE GRAND FINALE & PRIZE FOR BEST DRESSED.

# IT FOR CANCER

RAFFLE TICKETS, NAIL ART, PHOTOBOOTH, HAIR BEADING ,PICKLES & POWDER, MIRCHI BHAJJI , MASALA TEA & MUCH MORE.

**Cancer Council**
Do It For Cancer

**DETAILS OF THE PROGRAM AS FOLLOWS.**

**DATE:** SATURDAY, 1ST JUNE 2019
**VENUE:** DON MOORE COMMUNITY CENTRE
NORTH ROCKS PARK, 2 FARNELL AVENUE, CARLINGFORD 2118
**TIME:** 4 PM TO 9 PM
**DRESS CODE: HAWAIIAN COLOURS AND PRINTS, CASUAL OR FORMAL** - INDIAN OR WESTERN.
**ENTRY FEE (INCLUDES ENTREE AND DINNER)**
ADULT: $20 / CHILD: $10
FAMILY OF 4: $50 / CHILDREN UNDER 5: FREE

| Contact Vanitha Mandali Members for further details | | | |
|---|---|---|---|
| **Name** | **Contact details** | **Name** | **Contact details** |
| Shoba Vennelakanti | 0409420097 | Neeraja Namburi | 0406284318 |
| Vani Motamarri | 0418184111 | Susheela Ayalasomayajula | 0423684465 |
| Sasikala Raghavulu | 0413328763 | Malathi Pola | 0469304247 |
| Lakshmi Theertham | 0402345007 | Bhanu Varanasi | 0404526786 |
| Sangita sagi | 0421640719 | | |

## వాహిని పాఠకుల స్పందన

వాహిని ఏప్రిల్ సంచిక చాలా బాగుంది. కామేశ్వరి గారి గీతోపదేశం బాగుంది. పెయ్యేటి రంగారావు గారి బోరుసు చాలా బాగుంది.ఈ రోజుల్లో ఉద్యోగాల్లో బిజీగా ఉండి పిల్లలతో అనుక్షణం మానసిక వత్తిడి అనుభవిస్తున్న తల్లి దండ్రులు ఎలాంటి నిర్ణయం తీసుకోవాలి.వృద్ధులైన తల్లి దండ్రులను ఎలా చూసుకోవాలి..ఓల్డేజి హోమ్ తప్పు కాదు అని చక్కగా వివరించారు. డా. వంశీ రామరాజు గారి నా జ్ఞాపకాలు చాలా బాగున్నాయి. నిరంతర సేవా మహాత్ములు రామరాజుగారికి భగవంతుడు ఎలా సహకరించాడో చదువుతుంటే చాలా ఆశ్చర్యం కలిగింది.


శ్రీమతి జానకి వనం, హైద్రాబాద్

---

మీ వాహిని పత్రిక బాగుంది. అభినందనలు.  పరాయి దేశంలో ఉండి తెలుగు భాష పట్ల అభిమానం ఉండి అంత కష్టపడి పత్రిక నడపడం అభినందించాల్సిన విషయం

శ్రీమతి డి.కామేశ్వరి, హైద్రాబాద్

❖❖❖❖❖




❖❖❖❖❖

08:00 - 10:00 AM Sydney Time on Sat
02:30 - 04:30 AM India time
16:00 - 18:00 Hrs New York Time (Day -1 or Fri)
[ For India/US +1 Hour during Australia Winter Time]

Listen to Radio on 2TripleO FM 98.5 or DAB 985 or

You can also listen on PC/ internet, the URL is:
https://2tripleo.com.au/en-au/
http://s7.viastreaming.net/8500/m/

The program can also be listened over phone-audio by dialling: **+61 2 8080 5650**

via **TuneIn** App on **Android | iPhone**

**తెలుగువాణి – ఆస్ట్రేలియా స్వరవాహిని**
**2TripleO FM98.5 MHz**
**DAB 985**
**Saturdays 08:00 – 10:00AM Sydney Time**

27 సంవత్సరాలుగా సిడ్నీ తెలుగువారిని ప్రతి శనివారం ఉదయం 08:00 - 10:00 గంటల వరకు, మంచి మంచి అంశాలతో అలరిస్తూ, 25 ప్రసారకుల స్వచ్ఛంధ సేవలతో రేడియో కార్యక్రమాలను అందిస్తున్న తెలుగువాణి కార్యక్రమాలను
2TripleO FM 98.5 అలవరసాలపై
**వినండి. వినిపించండి. వింటూ ఉండండి.**
ప్రసారకులుగా కార్యక్రమాలు అందించాలనే ఆసక్తి ఉన్నవారు;
కారక్రమాలకు ఆర్థికంగా ప్రోత్సాహం అందించ తలచుకున్నవారు;
వ్యాపార ప్రకటనలను ఇవ్వదలచుకొన్నవారు;
మా కార్యక్రమాలపై అభిప్రాయాలను తెలియచేయాలనుకొనేవారు – సంప్రదించండి:

శ్రీ సారధి మోటమర్రి, 0430 022 130 or vani@sydneytelugu.org

**https://www.facebook.com/TeluguVaniSydney**


❖❖❖❖❖




❖❖❖❖❖

# ఘనంగా జరిగిన సిడ్నీ తెలుగు అసోసియేషన్ ఉగాది సంబరాలు

సిడ్నీ తెలుగు అసోసియేషన్ నిర్వహించిన ఉగాది సంబరాలు —ఒక తీయని తెలుగు మాటలఆనందహేల, మధురగీతాల మకరంద మాల, ఆత్మీయులతో మరపురాని జ్ఞాపకాల జాల!

చక్కనైన, చిక్కనైన తెలుగు జిగిబిగి పదాలతో చంద్రబోస్ గారు తను పాట రాసే తీరు, తెలుగు భాషపై మమకారం పెంచుకోమంటూ వారు ఇచ్చిన సందేశం, జీవితంలో ఉత్సాహంగా సాగడానికి స్ఫూర్తినిచ్చే వారి అనుభవాలు ప్రేక్షకులను అబ్బురపరిచాయి.

గోపికపూర్ణిమ లాలిపాట, మల్లిఖార్జున్ గారి ఆటపాట, పార్థుగారి మధురగళం తెలుగువారి మదిని పరవశించేసాయి. ఇంకా స్థానికంగా తెలుగుబడి చిన్నారులు మరియు కళాకారులు ప్రదర్శననిచ్చారు.చక్కనైన విందుభోజనం, పసందైన కార్యక్రమాలాతో ఉగాది వేడుకలు ముగిసాయి.















శ్రీమతి దూర్వాసుల కామేశ్వరి, హైదరాబాద్

# తానొకటి తలచిన..

**కా**లింగ్ బెల్ కొట్టిన నిమిషానికే తలుపు తెరచిన యువకుడిని చూసి "బాబూ, నిన్న పేపర్లో ఈ ప్రకటన ఇచ్చింది మీరే కదా!" తన చేతిలో పేపర్ చూపిస్తూ అడిగింది సీతమ్మ.

"ఆ.. ఆ... అవును, రండి లోపలికి, మాట్లాడుకుందాం" ఆమెని చూడగానే అతని మొహంలో ఒక విధమైన రిలీఫ్‌లాంటి భావం కదలాడింది.

ఆ వీధిలో అనేక అపార్ట్‌మెంట్ల మధ్య మిగిలిన ఒకే ఒక మేడ ఇల్లు. చుట్టూ చిన్న తోట. ముందు రకరకాల పూలమొక్కలు. చుట్టూ చూసి లోపలికి నడిచింది సీతమ్మ. అతను తలుపు తెరిచాక చూస్తే లోపల పెద్ద హాలు, పాతకాలం కిటికీలు, గుమ్మాలు, షోకేసుల నిండుగా రకరకాల బొమ్మలు, విక్టోరియన్ టైపు సోఫాలు, సెంటర్ టేబుల్, గోడల మీద రకరకాల ఫొటోలు. డబ్బున్నవారి ఇల్లని చెప్పకనే చెపుతున్నాయి అవన్నీ.

"అలా కూర్చోండమ్మా, మీ పేరు" తను కూర్చుంటూ అడిగాడతను.

"సీత... సీతమ్మండి."



"మీది ఈ ఊరేనా? మీకెవరూ లేరా? ఒంటరివారా? మా ప్రకటన అంతా చదివారా?" ప్రశ్నలన్నీ ఒకేసారి అడిగేశాడు.

"ఎవరన్నయ్యా వచ్చింది?" లోపల్నించి వస్తూ సీతమ్మవైపు ప్రశ్నార్థకంగా చూసి అడిగింది ఆ యువతి.

"నిన్న పేపర్లో మన ప్రకటన చూసి వచ్చారు. నా పేరు మాధవ్. ఈమె నా చెల్లెలు మాధురి. మేమే మా అమ్మగారికోసం ఆ ప్రకటన ఇచ్చాం."

"అన్నయ్యా, అమ్మ గదిలోకి వెళ్లి మాట్లాడదాం. ఆవిడా చూడాలి గదా! అన్ని విషయాలు ఆవిడ ఎదురుగా మాట్లాడితే నయం కదా!" అంటూ "లోపలికి రండి" అని పిలిచింది మాధురి.

"అవునులే, మళ్లీ మనం చెప్పనక్కరలేకుండా ఆవిడ ఎదురుగా మాట్లాడడమే మంచిది" అంటూ అతను లేచాడు.

లోపల గదిలో వెండితీగల్లాంటి జుత్తు, కళగా ఉన్న మొహం, పండి మగ్గిన జాంపండు రంగు శరీరఛాయలో పాతకాలం పందిరిమంచం మీద, తలగడలమీద ఆనుకుని కూర్చున్న ఎనభై పైబడిన వయసుగల ఆమెని చూడగానే గౌరవభావం కలిగింది సీతమ్మకి. చేతులు జోడించి నమస్కరించింది.

"అమ్మా, ఈవిడ సీతమ్మగారని మన ప్రకటన చూసి వచ్చారు" ఆమెతో అన్నాడు మాధవ్.

ఆమె తల ఊపి "అలా కూర్చోండమ్మా!" అంది కాస్త అస్పష్టంగా.

"ఈవిడ మా అమ్మ అనసూయమ్మగారు. ఎనభై నాలుగేళ్ల వయసు. ఇన్నాళ్లూ ఆరోగ్యంగానే ఉన్నారు. ఎవరిమీదా ఆధారపడకుండా ఆవిడ పని ఆవిడ చేసుకుంటూ ఒంటరిగా ఇక్కడే గడుపుతోంది. నేను, మా చెల్లెలు మాధురి ఇద్దరం అమెరికాలో ఉంటాం. మా నాన్నగారు న్యాయమూర్తిగా పనిచేసి రిటైరయ్యారు. ఆయన పోయి ఎనిమిదేళ్లయింది. అప్పటినుంచీ మా అమ్మ పనివాళ్ల సహాయంతోనే ఇంటిపనులన్నీ చక్కబెట్టుకుంటూ ఇన్నాళ్లూ కాలక్షేపం చేసింది. మా మామయ్య ఇక్కడికి దగ్గరలోనే ఉంటారు. ఆవిడకేదన్నా సహాయం కావలిస్తే వచ్చి చూసి, చేసి పెడతాడు. ఈ ఇల్లు మాదే. పొలాలున్నాయి. మా అమ్మగారికి పెన్షన్ వస్తుంది. డబ్బుకేం లోటు లేదు. తనపాటికి తను స్వతంత్రంగా ఇన్నాళ్లూ గడిపింది. కానీ నెల రోజుల క్రితమే ఆమెకు పక్షవాతం వచ్చింది. దాంతో ఎడమ కాలు, చెయ్యి చచ్చుబడిపోయాయి. ఫిజియోథెరపీ జరుగుతోంది. ఇంతకుముందు కంటే ఇప్పుడు కొంచెం నయమే. కానీ మా అమ్మకు కాలు, చేయి స్వాధీనంలోకి వచ్చేవరకు ఇరవై నాలుగ్గంటలూ ఒక మనిషి తోడు కావాలి. రోజంతా ఆమెను కనిపెట్టుకుని ఉండి, ఆవిడ అవసరాలు చూసే మనిషి కావాలి. మంచాన పడడంవల్ల ఆవిడకు ఈ సమస్య మొదలైంది.

మా అమ్మ పాతకాలపు మనిషి. తలస్నానం, మడి, పూజ, మహానైవేద్యం పూర్తికానిదే అన్నం తినదు. ఉదయమే పూజ చేసుకోనిదే కాఫీ కూడా తాగదు. ఆవిడ ఉన్నన్ని రోజులూ ఇంట్లో ఆ ఆచారవ్యవహారాలు దెబ్బతినకుండా పాటించాలనేదే ఆవిడ కోరిక. ఈ ఆఖరి రోజుల్లో ఆవిడ అభిమతానికి అడ్డు రావడం మాకిష్టం లేదు. అంచేత ఏ బాదరబందీలు లేకుండా రోజంతా ఆవిడ అవసరాలు చూస్తూ, వంటావార్పూ చేసి ఆమెని కనిపెట్టుకుని ఉండే మీలాంటి ఆవిడ కోసమే ఈ ప్రకటన ఇచ్చాం.

ఉదయమే ఆమెని బాత్‌రూమ్‌లో కూర్చోపెడితే కాలకృత్యాలు తీర్చుకుని బ్రష్ చేసుకుంటారు. తర్వాత ఆవిడ స్నానం చేయడానికి కాస్త సాయం చేసి, నైట్‌గౌన్ తొడిగి, జుత్తు దువ్వి ఆమెని తయారుచెయ్యాలి. మనిషి సాయం లేకుండా ఆవిడ ఈ పనులన్నీ చేసుకోలేదు. ఉదయం స్నానం అయ్యాక వీల్‌చెయిర్‌లో దేవుడి గది గుమ్మం దగ్గర కూర్చోపెట్టండి. కాసేపు స్తోత్రాలు చదువుకున్నాక కాఫీ ఇవ్వండి."

''అవన్నీ ఆవిడకు నేను చెపుతాలేరా నాయనా! నేను చెప్పి చేయించుకుంటాలే" అనసూయమ్మ నెమ్మదిగా అంది. ఆవిడకి ఇంకా మాట సరిగ్గా రాలేదు.

"ఉండమ్మా! ఆమె చెయ్యాల్సిన పనులన్నీ ముందే చెప్పాలి గదా! తరువాత ఇది చెప్పలేదు, అది చెప్పలేదని అనుకోకూడదు. నీవింకా సరిగా మాట్లాడలేక పోతున్నావు కదా, ఏం చెప్పగలుగుతావ్?" అన్నాడు మాధవ్.

"అయ్యో! నాకు తెలుసు బాబూ! ఈ చిన్న పనులకోసమే గదా ఆవిడ దగ్గర ఉండాలి. నేను చూసుకుంటాను బాబూ, ఆవిడకు ఏ సమయంలో ఏది కావాలో ఒకటి రెండు రోజులు చెపితే చాలు."

"అవును. ఇది మీ ఇల్లనుకోవాలి. ఆవిడ మీ అమ్మగారనుకోండి. ఇల్లు నడపాలి. అంటే సామాన్లు, కూరలు అన్నీ చూసుకోవాలి. ఆవిడకేం కావాలో వండి పెట్టాలి. రాత్రిపూట పిలిస్తే పలికేలాగా, ఆవిడతో ఈ గదిలోనే మీరు కూడా మంచం వేసుకుని పడుకోండి."

ఇంత వివరంగా ఎందుకు చెపుతున్నానంటే మేం దూరదేశంలో ఉంటాం. ఏడాదికి అతికష్టం మీద ఒకటి రెండుసార్లు మించి రాలేం. మా ఉద్యోగాలు, పిల్లల చదువుల మధ్య సెలవు దొరకదు. అమ్మని మాతో తీసుకెళ్లే పరిస్థితి లేదు. అక్కడ ఇంట్లో రోజంతా ఎవరూ ఉండరు. నర్సుల్ని పెట్టి చేయించుకునే స్తోమత ఉండదు. అక్కడ వైద్యం చాలా ఖరీదు. మా ఆస్తులు చాలవు. ఈ వయసులో ఆవిడ దేశం విడిచి రాదు. అందువల్ల సమయానికి అన్ని సదుపాయాలు సమకూర్చిపెట్టే ఒక మంచి మనిషికి అమ్మను అప్పజెప్పామంటే మాకు కాస్త మనశ్శాంతిగా ఉంటుంది. అందుకే ఇన్ని విధాలుగా మీకు చెపుతున్నాం."

"అర్థమైంది బాబూ, తల్లి పట్ల మీ ప్రేమాభిమానాలు చూస్తుంటే ముచ్చటగా ఉంది. మీరు నిశ్చింతగా వెళ్లండి. నన్ను నమ్మండి" భరోసా ఇచ్చింది సీతమ్మ.

"సరే, అమ్మకి మందులు అవీ మామయ్య కొనిస్తాడు. ఇక్కడ ఏ టైములో ఏ మందులు వేయాలో రాసిపెట్టాం. బ్యాంక్‌నుంచి డబ్బు తీసుకొచ్చి అమ్మకిస్తారు. ఇంటి ఖర్చుకి అమ్మను అడిగి డబ్బు తీసుకుని లెక్కచెప్పండి. ఏదన్నా అవసరం అయితే మామయ్య నంబరు, డాక్టరు నంబరు, మా ఫోన్ నెంబర్లు అన్నీ రాసిపెట్టాం. మీకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూసే పూచీ మాది. మీరు అమ్మని చూసుకోండి. మిమ్మల్ని మేం చూసుకుంటాం."

"చాలు బాబూ! అంత మాటన్నారు. నాకొక మంచి నీడ, అమ్మగారికి తోడు దొరికింది. ఈ నీడన నా రోజులు వెళ్లిపోతే చాలు" దండం పెట్టి అంది.

"మీగురించి మీరేమీ చెప్పలేదు. మీ వివరాలు చెప్పండి. పిల్లలున్నారా మీకు?" అడిగింది మాధురి.

"ఉన్నారమ్మా, నాకూ మీలాగే ఓ కొడుకు, కూతురు ఉన్నారు. నా భర్త చాలా చిన్నప్పుడే పోయారు యాక్సిడెంట్‌లో. అప్పటినుంచీ రెక్కల కష్టం మీదే వంటలు చేస్తూ పిల్లల్ని పెంచాను. ఆస్తిపాస్తులు లేవు. పిల్లల్ని చదివించి ఓ దారికి తెచ్చాను. కూతురు పెళ్లి చేశాను. కొడుకుని శక్తికి మించే చదివించాను. పెళ్లి చేశాను."

"మరి, మీ అబ్బాయి, కోడలు ఉండగా ఇలా ఎందుకు ఇంట్లోంచి వచ్చేస్తున్నారు? వాళ్లేమైనా అభ్యంతరం చెపుతారేమో!" సందేహంగా అడిగింది మళ్లీ.

"చెపుతారమ్మా! తప్పకుండా నన్ను వెళ్లనీయరు. రాత్రింబగళ్లు జీతం బత్తెంలేని చాకిరీ చేసే నమ్మకమైన మనిషి వాళ్లకి మరొకరు ఎక్కడ దొరుకుతారమ్మా? కానీ ఇంక నా ఈ అరవై ఏళ్ల వయసులో అంత శ్రమ తట్టుకోలేక, కాస్త ప్రశాంతంగా, విశ్రాంతిగా మిగిలిన జీవితం గడపాలనిపించింది. రాత్రింబగళ్లు చాకిరీ చేసి చేసి, ఇటు వంట, ఆడపిల్లలు, రోజంతా అన్నన్ని బాధ్యతలు నెత్తిన వేసుకుని మోయలేక, పనులు చేయలేక నలిగిపోయి ఈ నిర్ణయానికి వచ్చాను."

"మరి మీ అబ్బాయికి మీరిక్కడ ఉన్నారని తెలిసి వచ్చి ఏదన్నా గొడవ చెయ్యరు గదా!" అన్నాడు మాధవ్.

"అదంతా నేను చూసుకుంటాను బాబూ! రేపు తెల్లారగనే వస్తాను. ముందుగా చెపితే అడ్డు చెప్పవచ్చు. వచ్చాక నాల్గురోజులు పోయాక చెపుతా."

"సరే, అదంతా మీరు చూసుకోండి మరి. మీ బ్యాంక్ అకౌంట్ ఉంటే పాస్‌బుక్, ఆధార్‌కార్డు తెచ్చుకోండి. ఈ పనికి మీకు ఎంత ఇమ్మంటారో చెప్పండి. ఇంట్లో అన్ని వస్తువులూ వాడుకోండి. భోజనం సరేసరి. అమ్మకి బోలెడు చీరలున్నాయి. సగం వాడినవి తీసుకోండి. సబ్బు, నూనెలు సహా మొత్తం మీ ఖర్చంతా మాదే. ఇవన్నీ కాకుండా జీతంగా మీకు ఎంత కావాలో చెపితే..."

"మీ ఇష్టం బాబూ! నాకు భవిష్యత్తులో ఏదన్నా అవసరానికి అంటే నా మందులకి వాటికి కావల్సివచ్చే విధంగా, నాదంటూ కొంత డబ్బు ఉండేట్టు చూడండి. ఇక్కడ ఈ ఇంటినీ, మిమ్మల్నీ చూసిన తర్వాత నాకు కావాల్సిన ప్రశాంతత దొరుకుతుందనిపించింది. ఇంక మీరేం ఇచ్చినా నేనేమీ అడగను. నా డబ్బు బ్యాంక్‌లో వేసే ఏర్పాటు చెయ్యండి. చిల్లర ఖర్చుకి కాస్త చేతిలో పెట్టండి. అంతకంటే నాకేం కావాలి?" నిజాయితీగా అడిగింది సీతమ్మ.

"సరే, ఏడాదికి ఒక లక్ష రూపాయలు మీ పేరన బ్యాంక్‌లో వేస్తాం. మిమ్మల్ని చూడగానే మాకు భరోసా, నమ్మకం కలిగాయి. మా అమ్మని మీకు అప్పచెప్పి

మేం నిశ్చింతగా వెళ్లచ్చు అనిపించింది. ఇంటిమనిషిలా అనిపిస్తున్నారు. ఆ నమ్మకం నిలబెట్టుకుని ఆమె చివరి రోజులు ప్రశాంతంగా గడిచేందుకు సహాయం చెయ్యండి. సరేనా! ఆవిడని మీరు జాగ్రత్తగా చూసుకోండి. మీ భవిష్యత్తుని మేము చూసుకుంటాం" అన్నాడు మాధవ్.

"ఇంతకంటే నాకు ఇంకేమీ అక్కరలేదు బాబూ! ఆ మాట చాలు. రేపు ఉదయం వచ్చేస్తాను" అని నిలబడి అందరికీ నమస్కారం చేసింది సీతమ్మ.

"మంచిది. రేపు మీకు అన్నీ చూపించి, ఎల్లుండి మేం వెళ్లిపోతాం. మా ప్రయాణాలు ఏర్పాటు చూసుకుని మీకన్నీ అప్పగించి వెడతాం" అన్నాడు మాధవ్.

❖ ❖ ❖

రాత్రి అందరూ పడుకున్నాక నిశ్శబ్దంగా తన బట్టలు, సామాన్లు రెండు షోల్డర్ బ్యాగుల్లో సర్దుకుని తెల్లారి ఐదున్నరకల్లా గుమ్మం దాటి ఆటోమేటిక్ తాళం ఉన్న తలుపు లాగి ఇంట్లోంచి బయటపడింది సీతమ్మ.

'ఆదివారం సెలవు కాబట్టి బాగా పొద్దెక్కేవరకు ఎవరూ నిద్ర లేవరు. ముందుగా చెప్పి బయలుదేరితే నానా యాగీ చేస్తాడు కొడుకు. తనను లోపల పెట్టి బయట తాళం వేసుకుని వెళ్లినా వెళతారు. అందుకే తనకు ఇదొక్కటే దారి' అనుకుంది సీతమ్మ. మనసుకి కష్టంగానే అనిపిస్తోంది. కానీ తప్పదు! తన కష్టాన్ని, తన శ్రమని గుర్తించి కనీస ఓదార్పు, సానుభూతి కూడా చూపించడు కొడుకు. ఇంట్లో గాడిద చాకిరి చేస్తున్నాగానీ 'మా అమ్మని ఇంటి పట్టున ఉండి పిల్లల్ని చూసుకోమన్నాం. అంతేగా! ఇందులో ఏం కష్టం ఉందనీ' అనుకుంటారు వాళ్లు. 'ఇద్దరం కష్టపడి డబ్బు సంపాదిస్తున్నాం. ఎవరి కోసం? మనకోసమేగా! ఇది మన ఇల్లే గదా, వాళ్లు ఆవిడ మనవలే గదా! ఆవిడ బయటివాళ్లకెవరికో చేయడం లేదుగా' అనుకుంటారు వాళ్లు.

'వంటపని చేయడం ఒక ఎత్తు. రోజంతా ఏడాది లోపు పిల్లాడు, మూడేళ్ల పిల్ల చేసే అల్లరి తట్టుకుంటూ, వాళ్ల అవసరాలు చూస్తూ, వాళ్లకి అన్నం తినిపిస్తూ, తాగిస్తూ ఆలనాపాలనా చూసుకోవడం మరో ఎత్తు. తనకు ఒక్క క్షణం విశ్రాంతి లేదు. టీవీలో చిన్న ప్రోగ్రాం కూడా చూడలేదు. కాసేపు అలసిన శరీరానికి విశ్రాంతి లేదు. పూజ, నమస్కారం, గుళ్లూ గోపురాలు, ఇరుగమ్మ, పొరుగమ్మ, ఆఖరికి ఓ పేపరైనా చదువుకునే తీరిక లేని చాకిరి తనది. ఈ కాలం పిల్లలకు తినిపించడానికి, తాగించడానికి గంటలగ్గంటలు పడుతుంది. ఒక్కమాట అనకూడదు, కసరకూడదు. ఇల్లంతా ఎంత సర్దినా అంతే! సాయంత్రం కోడలుగారు వచ్చేసరికి "ఏమిటీ కొంప! కాస్త సర్దలేరా?" అని మొహంమీదే అడుగుతుంది. తల్లి రాగానే పిల్ల వాటేసుకుని "మమ్మీ! చూడు మమ్మీ! బామ్మ నన్ను తిట్టింది. ఇలా చేయి పట్టుకుని లాగింది. కోప్పడింది" అంటూ కంప్లైంట్లు.

ఇక దాంతో "పిల్లల్ని కాస్త ప్రేమగా చూడాలి. అలా కసురుకుంటే ఎలా?" అని మొహం చిట్లింపులు. పోనీ తను ఇంటికి వచ్చిన తర్వాతైనా కాస్త పిల్లల్ని చూస్తుందా? అప్పుడు కూడా మళ్లీ తనమీదే భారం. "మామ్మనడుగు, మామ్మ అన్నం పెడ్తుంది వెళ్లు. వీడికి పాలు పట్టండి" అంటూ మంచమెక్కి కూర్చుని పురమాయింపులు. కొడుకు ఇవన్నీ చూసినా పట్టించుకోడు. 'ఇంట్లో మనిషి... చేయకేం చేస్తుందిలే!' అనుకుంటారు. 'ఈ ఇంటికోసం అరవై ఏళ్లు చాకిరీ చేసింది తను. ఈ కొంపకి, ఈ మనుషులకి చేసిన చాకిరి చాలు. ఈ ఆఖరి రోజుల్లో ప్రశాంతంగా, కాస్త విశ్రాంతిగా తన కోసం తను బతికే చోటు దొరికింది చాలు.'

❖ ❖ ❖

"ఈ రోజు మా అమ్మ చేతి భోజనం తిన్నట్టుంది మాకు. మా వంటల్లాగే వున్నాయి రుచులన్నీ సీతమ్మగారూ! మా అమ్మకీ నచ్చింది మీ వంట. ఆవిడ ఈ రోజు ఒక ముద్ద ఎక్కువే తింది. ఇంక మేం నిశ్చింతగా వెడతాం." ఆ రోజు మాధురి సీతమ్మ కూడా వుండి ఇల్లంతా తిప్పి ఏ సామాన్లు ఎక్కడెక్కడున్నాయో అన్నీ చూపించింది. తన తల్లి అనసూయమ్మ రోజూ కట్టుకునే బట్టలు, ఆవిడ పూజ గది, రోజూ వినే భక్తి పాటల కేసెట్లు, టూ ఇన్ వన్ అన్నీ చూపించి అప్పచెప్పింది. "ఇంక ఈ ఇల్లు మీది అనుకోండి" అంది వీధి తాళం చెవులు అప్పజెబుతూ.

"మీ నమ్మకం నిలబెడతానమ్మా!" అంది సీతమ్మ తాళాలు అందుకుంటూ.

మర్నాడు తొమ్మిది గంటలకి ప్రయాణం. సామాన్లు సర్దుకుని అంతా కాస్త ఆలస్యంగానే పడుకున్నారు. ఐదు గంటలకి అలారం పెట్టారు. అలారానికి పావుగంట ముందే లేచింది సీతమ్మ. అలవాటుగా అందరూ లేచి కాలకృత్యాల్లో పడ్డారు. ఇంత హడావిడి జరుగుతున్నా, టైము ఆరు దాటుతున్నాగానీ అనసూయమ్మ గాఢనిద్రలోనే ఉంది. అది గాఢనిద్ర కాదని అందరికీ అర్థమయ్యేసరికి ఇల్లంతా గందరగోళంగా తయారైంది. ప్రయాణాలు ఆగిపోయాయి. ఫోన్లు, హడావిడి, జనం... ఊరంతా తరలివచ్చింది. అనాయాస మరణం! ఎంత అదృష్టం అన్నారంతా. బతికినన్నాళ్లు రాణిలా బతికింది. వెళ్లేటప్పుడు అంత దర్జాగానూ వెళ్లింది. రావల్సిన వాళ్లొచ్చారు. పిల్లలిద్దరూ దగ్గరే ఉన్నారు. కనుక కార్యక్రమం వెంటనే జరిగిపోయింది. ఈ గలాభా మధ్య యాంత్రికంగా అన్నింట్లో అందరికీ సాయపడుతున్న సీతమ్మకి తన పరిస్థితి ఏమిటో తనకే అర్థం కానంతగా ఆవిడ బుర్ర మొద్దుబారిపోయింది.

"మేం వెళ్లి అంతదూరం నుంచి మళ్లీ రానవసరం లేకుండా, ఎవరికీ ఇబ్బంది కలిగించకుండా అమ్మ తన దారి తను చూసుకుంది. మంచాన పడి ఎవరిచేతా చేయించుకోకుండా ఇలాంటి సునాయాస మరణంతో హాయిగా వెళ్లిపోయింది. బహుశా, మేం ఆమెకోసం పడే ఆరాటం, వదిలి వెళ్లలేని నిస్సహాయస్థితి చూసి మీరంతా హాయిగా నిశ్చింతగా వుండండి నాయనా! అన్నట్టు వెళ్లిపోయింది" కొడుకు కళ్లు తుడుచుకుంటూ అన్నాడు.

"అమ్మని ఎలా వదలి వెళ్లాలి? అంతదూరం నుంచి తరచూ ఎలా రాగలం? అని తల్చుకున్నపుడల్లా చాలా దిగులుగా వుండేది. ఇప్పుడింక ఆ దిగులే లేకుండా చేసింది" మాధురి రుద్ధకంఠంతో అంది.

"ఆవిడ మహాతల్లి, సునాయాసంగా దాటిపోయారు. ఆవిడకి సేవ చేసుకునే అదృష్టం నాకు లేకపోయింది. ఇప్పుడింక నా గతేమిటి బాబూ!" మూడో రోజు కాస్త సావకాశంగా అందరూ కూర్చుని మాట్లాడుకుంటున్న సమయంలో తన మనసులో దొలిచే ప్రశ్న బైటపెట్టింది సీతమ్మ.

"అవునండీ, మీరు అనకముందే నా మనసులోనూ అదే మాట మెదులుతోంది. 'అయ్యో పాపం! మనల్ని నమ్మి ఇల్లు వదిలి వచ్చారు. ఇప్పుడేం చెయ్యాలి?' అని నేనూ ఆలోచిస్తున్నానమ్మా!"

"బాబూ, ఇంక ఇప్పుడు నా కొడుకు ఇంటికి వెడితే నా బతుకింకా హీనమై పోతుంది. ఎవరికైనా చెప్పి నాకింత దారి చూపండి. ఏ అనాథాశ్రమంలోనైనా ఫరవాలేదు."

"చూస్తానమ్మా! మా మామయ్యకి, తెలిసినవారికి చెప్పి ఏదో ఒకటి ఏర్పాటు చేసే వెడతాను. ఈ పది రోజులు మీ సాయం మాక్కావాలి. మీ పెద్దరికం, సలహా, సహాయం అవసరం. ఈ దినకార్యక్రమాలు పూర్తికానీండి" హామీ ఇచ్చాడు మాధవ్.

❖ ❖ ❖

సీతమ్మ కష్టాలకి కరిగిపోయి, ఆ దేముడే పంపినట్టు ఇంటి పురోహితుడు వచ్చి "బాబూ! మన వెంకటేశ్వరస్వామి గుడి పెద్ద పూజారిగారు గుడిలో రెండుపూటలా నైవేద్యం పెట్టడానికి ఎవరన్నా మంచిమనిషి కావాలన్నారు. వెంటనే నాకు మీ మాట గుర్తొచ్చింది. ఆవిడకి అభ్యంతరం లేకపోతే, గుడిలోనే వుంటూ ఆ దేముడికి సేవ చేసుకునే అవకాశం వచ్చింది. పూజారిగారి భార్యే ఇన్నాళ్లు ప్రసాదాలు చేసేవారు. ఆవిడ పోయాక ఆయన అవస్థ పడ్తున్నాడు. ఆయనకీ వయసు అయిపోయింది. ఏ బాదరబందీలు లేకుండా, గుడిలోనే వుంటూ ఈ పని చేయగలిగినవారు కావాలిట. రోజూ పులిహోరా, దద్ధోజనం, చక్రపొంగలిలాంటి నైవేద్యాలు రెండుపూటలా ఆయన చెప్పినట్టు చేయాలి" అన్నాడు పురోహితుడు.

"ఆమె చేయగలరనే అనుకుంటున్నాను. ఏమ్మా, ఏమంటారు?" అని అడిగాడు మాధవ్.

"అయ్యో! వంటలు చేసిన చేతులు బాబూ ఇవి. ఆ దేముడికి నైవేద్యం చేసే భాగ్యం దొరకడం నా అదృష్టం అనుకుంటాను. తప్పకుండా ఈ పని నాకు ఇప్పిస్తే మీ మేలు మరచిపోను. నిశ్చింతగా ఆ భగవంతుని సన్నిధిలో ప్రశాంతంగా నా జీవితం వెళ్లిపోతే అంతకంటే ఏం కావాలి?" ఆరాటంగా అంది.

"గది ఇస్తారు. జీతం వుంటుంది. మీరు వంట చేసుకోవచ్చు. ప్రసాదాలు ఎలాగో వుంటాయి. రోజుకి రెండు మూడు కిలోల పైనే బియ్యం ప్రసాదాలు చెయ్యాల్సి వుంటుంది. పర్వదినాల్లో ఇంకా ఎక్కువే. ఉదయం, సాయంత్రం కాస్త పని. మిగతా..."

"ఏమయినా, ఎంతయినా చేస్తాను. ఈ సంసారబాధ్యతలు, చాకిరీ తప్పింది, ఆ దేవుడి సాన్నిధ్యం దొరికింది. ఆ మహాతల్లికి సేవ చేసే అదృష్టం దొరకలేదు గానీ, ఆవిడవల్ల నాకింత మేలు జరిగింది బాబూ! ఇదంతా మీ దయే! ఆ దేముడే

మీ ద్వారా నాకి అవకాశం కల్పించాడనుకుంటాను. 'కొడుకింట్లో చాకిరీ చేయవు గానీ, ఇంకొకరింట్లో నౌకరి చేసేందుకు దిగజారావా?'అని కొడుకు ఎత్తి పొడవకుండా ఆ భగవంతుడే ఈ దారి చూపించాడు."

"అయితే ఈవాళే వెళ్లి ఆయన్ని కలవండి, అన్నీ మాట్లాడుకోండి" అన్నారు శర్మగారు.

"అలాగే సాయంత్రం నేనే తీసికెళ్లి మాట్లాడి ఆయనకి అప్పగించి వస్తే నా బాధ్యత తీరుతుంది" అన్నాడు మాధవ్.

రెండు చేతులెత్తి ఆ దేముడికీ, మాధవ్‌కీ చెమర్చిన కళ్లతో నమస్కారం చేసింది సీతమ్మ.

❖❖❖❖❖

SoftLabs®
Demands Delivered
IT CONSULTING SERVICES COMPANY
TRAINING SERVICES
- SOFTWARE TESTING
- PRE SALES ANALYSIS
- BUSINESS ANALYSIS
- AGILE TRAINING
CONSULTING SERVICES
- CONTRACT MANAGEMENT
- PAYROLL MANAGEMENT
- RESOURCE MANAGEMENT
- STAFFING
CONTACT : SREENI PILLAMARRI P: 0410 756 040 | E :BUSINESS@SOFTLABS.COM.AU | W: WWW.SOFTLABS.COM.AU
SYDNEY | MELBOURNE | CANBERRA | ADELAIDE | BRISBANE | PERTH | TASMANIA

❖❖❖❖❖




❖❖❖❖❖

# టెక్నాలజీ

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి, హైద్రాబాద్



1. ఒకప్పటి రోజుల్లో..............

' అన్నయ్యా! ఇంకో రెండురోజులుండన్నయ్యా! బాబిగాడు బెంగ పెట్టుకుంటాడు నీకోసం.'

' లేదమ్మా, అర్జంటు పనుంది, వెళ్ళాలి. ఒక్క ఉత్తరం ముక్క రాయి. వెంటనే బయలుదేరి వచ్చేస్తా.'

2. ఇంకొన్నాళ్ళు పోయాక................

' అన్నయ్యా! ఇంకో రెండురోజులుండన్నయ్యా. చిట్టితల్లికి నువ్వంటే ప్రేమ. బెంగపెట్టుకుంటుంది.'

' లేదమ్మా. వెళ్ళాలి. అమ్మకి ఆరోగ్యం బాలేదు. కాకిచేత కబురంపినా రెక్కలు కట్టుకు వాల్తా. సరేనా?'

3. మరికొన్నాళ్ళు పోయాక

' అన్నయ్యా! ఇంకో రెండురోజులుండన్నయ్యా. మీబావ ఊరెడతారు.'

' లేదమ్మా, వెళ్ళాలి. ఒక్క ఫోనుకొట్టు. వెంటనే నీ ముందుంటా.

4. కొన్నేళ్ళు పోయాక

' అన్నయ్యా! పిల్లలిద్దరూ వివాహాలయి, అమెరికా వెళిపోయారు. ఒంటరితనం బాధిస్తోంది. ఒక్కసారి రా అన్నయ్యా.'

' ఎందుకమ్మా బెంగ? చక్కగా టివి.చూడు. మంచి కాలక్షేపం. ఎస్.ఎమ్.ఎస్. చెయ్యి, వచ్చేస్తా.'

5. ఇప్పటి రోజులకి వచ్చేసాం.

' అన్నయ్యా!  ఒక్కసారి రావూ?  నీతో తనివితీరా మాట్లాడలనుంది.'

' అయ్యో, పిచ్చితల్లీ!  ఎందుకమ్మా బెంగ?  ఇంటర్‌నెట్‌లో మౌస్ క్లిక్ చెయ్యి.  చాట్‌లో అనేక విషయాలు మాట్లాడుకుందాం.'

6. తాజాగా.............

' అన్నయ్యా!  నిన్ను చూసి చాలా ఏళ్ళయింది.  ఒక్కసారి రావూ?  నాకు ఒంట్లో బాగుండటంలేదు.'

' అయ్యో, బంగారుచెల్లీ!  రోజులు మారాయి.  ఇప్పుడు టెక్నాలజీ ఎంతో పెరిగింది.  ఎందుకమ్మా బెంగ, ఇంటర్‌నెట్ మనచెంతనుండగా?  రాత్రి స్కైప్‌లోకి రా.  తనివితీరా చూసుకుంటూ మాటాడుకుందాం.  ప్రపంచంలో ఏ దేశంలో ఉన్నా చక్కగా స్కైపులో మాట్లాడుకోవచ్చు, ఒక్క దేముడితో తప్ప.

7. కొద్ది క్షణాలక్రితం..............

' అన్నయ్యా!  నిన్ను లైవ్‌లో చూడాలనుందన్నయ్యా.  మనశ్శాంతి లేదు.'

' అయ్యో, ఎందుకమ్మా దిగులు?  ఈ వయసులో హాయిగా రామాయణం, భాగవతం,భగవద్గీత చదువమ్మా.  మనశ్శాంతిగా వుంటుంది.'

8. ఆఖరిమజిలీ...........

' చెల్లీ!  చెల్లీ!  స్కైప్ ఆన్ చేస్తున్నా, రా.'

ఇంకెక్కడి చెల్లి?  ఈ లోకం విడిచి వెళిపోయింది!



# చీకట్లో ఎంచక్కా...

డా. మూర్తి చెన్నాప్రగడ, సిడ్నీ



మస్తిష్కం లో మరుగున పడ్డ

ముచ్చట్లన్నీ

మనసారా ముందరేసుకోవచ్చు....

సరదాల పందిరేసుకోవచ్చు

………......చీకట్లో ఎంచక్కా!

కొవ్వొత్తి వెలుగంచున

రంగుల కలలని పొంగించొచ్చు…

కరిగిన ఆ కొవ్వొత్తి

కార్చే కన్నీట్లో

చెరగని  జ్ఞాపకాల్ని

తడియారబెట్టొచ్చు

………......చీకట్లో ఎంచక్కా!

చుక్కల చూపుల నీడల్లో

నెచ్చెలి కౌగిట

ఉప్పొంగే ఉద్వేగానికి

కొత్తర్థాలని కనిపెట్టొచ్చు ...

............చీకట్లోనే మరి ఎంచక్కా!!

చింపబడ్డ జాకెట్లు

కంతబడ్డ పాకెట్లు

కలహాలు కత్తిపోట్లు

చెడిన నుదుటి బొట్లు

ప్రపంచమంతా పొట్లు,

సమస్యల స్టీల్ మేట్లు !

ఇవేవీ పట్టనట్లు

ఏదీ కనిపించనట్లు

గుడ్డిగా బతికేయొచ్చు....

............చీకట్లో ఎంచక్కా!

అందుకే,

చీకటి ని ఛీ కొడుతూ

వెలుతురు ఏదంటూ

కలవరం

అనవసరం!

బాధల గాధల్ని

మూటలు గట్టేసి

వీధిన పెట్టేసి,

ఊహల ఊపిరి మాటున

రాతిరి దుప్పటి చాటున

హాయిగా నిదరోదాం మరి....


............చీకట్లో ఎంచక్కా!

❖❖❖❖❖


SIRI SAMPADA'S
TELUGU VOICE OF AUSTRALIA
WHY INVEST WITH US ?
Duplex villas starting
at just ₹34.99lakhs
Located right next to a 1000 acre
Green Special Economic Zone
On Hyderabad - Bangalore NH 44
Assured monthly returns
Upto ₹15000 a month
THE WHITE VILLAS
JADCHERLA
+91 98854 54012 - +91 9908502222
SIRI SAMPADA
Trust . Innovation . Tradition
www.sirisampada.com
In Association With
Telugu Association Sydney

“అక్షర విన్యాస - ద రైసిన్గ్” గ్రంథకర్త

శ్రీ శనగవరపు ఉమామహేశ్, మెల్ బోర్న్




**తెలుగు అక్షరం VS ఆంగ్ల ఆల్ఫాబెట్:**

సృష్టిలో మనిషికి ఉన్న ప్రత్యేకత మాట్లాడటం. విన్న శబ్దాలను అలాగే ఉచ్చరించగలిగే వాక్ శక్తి మనిషికి మాత్రమే సొంతం. ప్రతి శబ్దానికి ఒక అర్థము, ప్రయోజనము కల్పించుకొని పదాలు, వాక్యాలు ఏర్పడగా; వాటి ఆధారముగా జగతిలో వేలకు వేలు ఉచ్చరింపగలిగే భాషలు పుట్టాయి. ఒక భాషా భవనము యొక్క విస్తృతి, నిర్మాణము, అందము, పటుత్వము అనేవి ఆ భాష యొక్క పునాదులైన అక్షరముల మీద, పద నిర్మాణము, వాక్య నిర్మాణము మీద ఆధార పడి ఉంటాయి. వేలకు వేల సంవత్సరాలు భాషా శబ్దాలు, పద కోశాలు అలాగే కాపాడబడాలంటే ఏమి చెబుతున్నామో అదే వ్రాసే ఒక పద్ధతి ఉండాలి. తెలుగు లో మనము ఏమి చెబుతామో అదే వ్రాస్తాము. దీని కారణముగా కూడా 2500 సంవత్సరాల పాటు అన్ని ఆటుపోట్లు తట్టుకొని తెలుగు నిలబడ గలిగింది. తెలుగు లిపిలో తెలుగు మరియు ఇతర ప్రముఖ భాషల పదాలే కాక ఆది వాసీ భాషల పదాలను, మాండలిక పద కోశాన్ని కూడా ఎలా పలుకుతామో తరతరాలు అలాగే భద్రపరుచవచ్చు. దీనికి ముఖ్య కారణం తెలుగు అనుసరించే "అక్షర మాల".

ప్రపంచము మొత్తము మీద, ఇప్పటికీ కొన్ని వందల మాతృ భాషల, వేల మాండలికాల భాషా వైవిధ్యత కేవలం భారతదేశంలో మాత్రమే మనుగడ సాగిస్తున్నాయంటే దీనికి ముఖ్య కారణం అక్షరాలు అనటంలో ఏమాత్రం సందేహం లేదు. మన భారతీయ భాషలన్నీ అనుసరించే "అక్షర మాల", కనీసం 3000 సంవత్సరములకు పూర్వము నుండీ వైదిక ప్రాతిశాఖ్య మరియు వేదాంగ శిక్షా శాస్త్రము ప్రాతిపదికన సంస్కృత సూత్రాల ఆధారముగా నిర్మించబడ్డవి. "ఫొనెటిక్స్" గా నేడు ప్రచలితమైన "శబ్ద శాస్త్రము" భారత దేశపు వేదాంగ శిక్షా శాస్త్రము ద్వారా ప్రపంచానికి అందింపబడిన ఒక వరము . ఈ అక్షరమాల కూర్పును భారతీయ భాషలే కాక దక్షిణాసియా, ఆగ్నేయ ఆసియా, మధ్య ఆసియా ప్రాంతపు అనేక భాషా సముదాయాలు ఆసరాగా తీసుకొన్నవి. సంస్కృతము మృత భాష అనే వారికి ఒక బిలియన్ పై చిలుకు భారతీయులు, దక్షిణాసియా, ఆగ్నేయ ఆసియాలో బ్రతికి ఉన్న వివిధ భాషల యొక్క అక్షరముల రూపములో సంస్కృతము అమర భాష అనే జవాబు లభిస్తున్నది.

కానీ ఈ వ్యవస్థకు భిన్నంగా ( IPA రహిత) ఆంగ్ల స్పెల్లింగ్స్ మాధ్యమముగా వ్రాయ బడిన అబారిజన్ ఆదివాసీల పద కోశాలు/డిక్షనరీలు కొన్ని సంవత్సరాల్లోనే ఇతరులు ఉపయోగించడానికే కష్టమయి, భాషా రక్షణ అనే శ్రమ వృధా అవడం జరుగుతోంది. ఆంగ్ల భాష అధికారికముగా ఉన్న ప్రాంతాలలో ఉన్న అబారిజనల్ మరియు ఆదివాసీ భాషల, ఇతర భాషల పద కోశాన్ని ఆంగ్ల స్పెల్లింగ్ వ్యవస్థననుసరించి నిర్మించిన కారణంగా కొన్ని తరాల తర్వాత అసలైన శబ్దాన్ని మరచి వేరొక ఉచ్చారణను ఆశ్రయించడం జరుగుతోంది, తద్వారా అనేక భాషల పద కోశాలు ప్రమాదంలో పడుతున్నాయి. మనకు తెలిసిన ఉదాహరణ "కడప" ను ఆంగ్ల స్పెల్లింగ్ వ్యవస్థననుసరించి "Cuddapah" గా నిర్మించగా "kadapa" గా ఈ మధ్య మనము మార్చుకున్న విషయము అందరికీ విదితమే. కానీ ఇంకా "kadapa" అంటే క'ద'ప అనాలో క'డ'ప అనాలో కన్ఫ్యూషనే ! ద, డ లకు - D ; శ, ష, స లకు -S ; త, ట లకు -T ; న , ణ లకు -N; ర, ఱ ల కు- R; ల, ళ లకు - L, చ, ఛ లకు -ch వాడటము మినహా ఆంగ్లములో ఇక వేరే మార్గం లేదు. తెలుగును ఆంగ్ల లిపిలో వ్రాయడము ఎక్కువవౌతున్న కారణముగా తెలుగు వారు త్వరలో వారి పద కోశం కోల్పోయే ప్రమాదం పొంచి ఉన్నది. ఎత్తుగా ఉన్నాను పట్టను బాబోయ్ అంటే తల తెగనరుక్కో అనే సలహా
వలె, ఆంగ్లము కోసం తెలుగు అక్షరాలు తగ్గించుకోమనే సంస్కర్తలూ సందర్భాలూ ఎదురవుతున్నవి. భిన్నంగా, ఆంగ్లభాషలో లాటిన్ నుంచి చొరబడ్డ 'C' ను గ్రీకు నుండి తీసుకున్న 'K' ను ఇప్పటికీ ఆలోచనా రహితంగా 26 ఆల్ఫాబెట్స్ లో పదిలపరుచుకొనటము, ఒకదానికి బదులు మరొకటి మార్చి వాడడము నేటికీ జరుగుతున్నది. అలా ఆంగ్లములో 'C-K' ; C-S; 'Z-G-J' వంటి రిడన్డెన్ట్ లెటర్స్ ఉన్నవి. ఆంగ్లములో మాట్లాడేదొకటయితే వ్రాసే తీరు మరొకటి, మచ్చుకు BUT - PUT, DO-GO, Psudeo . ఈ ఫొనెటిక్ ఉపద్రవాలను, గొప్ప ఆంగ్ల భాషావేత్తలు హెచ్చరించినా, సంస్కరణలకు ప్రయత్నించినప్పటికీ, ఏదో గుడ్డి గుర్తులతో జరిగే వ్యవహారము వలన ఫొనెటిక్ సూత్రాల విజ్ఞానాన్ని ఆహ్వానించలేని అశాస్త్రీయమైన పద్ధతి గా విస్తరించి, ప్రింటింగ్ ప్రెస్సు వాడకం తర్వాత ఈ లోపాలు నిగ్రహించలేని విధముగా విస్తరించి, ప్రింటింగ్ కొరకు లెటర్స్ ను లెక్కించి దాచే ప్రక్రియ పెరిగింది. ఈ దృక్కోణము వలన ఫొనెటిక్ భాషలకు కూడా ఇన్ని మూల శబ్దాలుంటాయనేందుకు (phonemes) బదులుగా ఇన్ని లిపి గుర్తులు/లెటర్సు (graphemes) ఉంటాయనే అశాస్త్రీయత పెరిగింది. సంక్లిష్టమైన ఆంగ్ల స్పెల్లింగ్ వ్యవస్థను సంస్కరించాలనే ప్రయత్నం కంప్యూటర్ యుగం వరకూ జరుగుతూనే ఉన్నది.

ఆంగ్లములో, ఏ తర్వాత బీ తర్వాత సీ ఎందుకు వస్తుందో తెలియదు కానీ, మన అక్షరముల కూర్పులో శాస్త్రీయత, వైజ్ఞానికత ఉన్నది. 3000 సంవత్సరముల పూర్వమే, భారతీయ వైదిక భాషావేత్తలు మానవుని ముఖగోళము లోగల అనేక శబ్ద ఉత్పత్తి స్థానాలను అత్యంత జాగురూకతతో పరిశీలించి విశ్లేషించి వాటిననుసరించి అర్థవంతముగా అక్షర క్రమము ఏర్పరచారు. ఈ అక్షరక్రమము నేటికీ బిలియన్ల మందిచే నిత్య జీవితములో వాడబడుతున్నది. అక్షరములు కేవలము భారతీయులు భాషలకే కాక విజ్ఞాన శాస్త్ర ఆవిష్కరణలకూ ఉపయోగపడినవి. మొట్టమొదట ప్రపంచానికి సున్నను మరియు దశాంశమానాన్ని భారతీయ గణిత శాస్త్రవేత్తలు సిద్ధాంతీకరించి అందించారనడము నిర్వివాదాంశము. ప్రపంచపు తొలి నిర్దిష్ట సాహిత్యమైన వేద భాగాల్లో 1నుండి 9 అంకెలు,దశాంశ మానము, బేసి సరి సంఖ్యలు విరివిగా వాడబడ్డాయి. ఖగోళ గ్రహాల దూరాలు లెక్క కట్టే అతి పెద్ద సంఖ్యలకు వాటి దశాంశ స్థానములకు అక్షరములను వాడిన ఘనత ఆర్యభట్టుది. ఈ "క ట ప య" (కాది నవ టాది నవ పాది పంచ యాద్యష్ట ) అక్షరముల ద్వారా నిర్మించిన చిన్న పదాల రూపంలో ఖగోళ సత్యాలను కొన్ని వేల సంవత్సరములకు పూర్వమే ప్రపంచానికందించాడు. ఇదే స్ఫూర్తితో మరికొందరు సంగీత వేత్తలు, 72 మూల సంగీత రాగాలను ఈ అక్షర విధానంలోనే సులభంగా విభజించారు. అక్షరమాల కూర్పుకు చెందిన రహస్యాలు సూత్రముల ఆధారముగా వివరిస్తాను గమనించండి.

❖❖❖❖❖









❖❖❖❖❖

## ప్రపంచంలోని మాతృమూర్తులందరికి మాతృదినోత్సవ శుభాకాంక్షలు




❖❖❖❖❖



చిత్రం: అమ్మ రాజీనామా (1991)

సంగీతం : చక్రవర్తి

గానం : చిత్ర

రచన: సీతారామశాస్త్రి

ఎవరు రాయగలరు అమ్మ అను మాటకన్నా కమ్మని కావ్యం
ఎవరు పాడగలరు అమ్మ అను రాగంకన్నా తీయ్యని రాగం
అమ్మేగా.. అమ్మేగా తొలిపలుకు నేర్చుకున్న బాషకి
అమ్మేగా ఆదిస్వరం ప్రాణమనే పాటకి
ఎవరు రాయగలరు అమ్మ అను మాటకన్నా కమ్మని కావ్యం
ఎవరు పాడగలరు అమ్మ అను రాగంకన్నా తీయ్యని రాగం

అవతార మూర్తి అయినా అనువంతే పుడతాడు
అమ్మ పేగు పంచుకునే అంతవాడు అవుతాడు
అవతార మూర్తి అయినా అనువంతే పుడతాడు
అమ్మ పేగు పంచుకునే అంతవాడు అవుతాడు
అమ్మేగా.. అమ్మేగా చిరునామా ఎంతటి ఘన చరితకి
అమ్మేగా కనగలదు అంత గొప్ప అమ్మని
ఎవరు రాయగలరు అమ్మ అను మాటకన్నా కమ్మని కావ్యం
ఎవరు పాడగలరు అమ్మ అను రాగంకన్నా తీయ్యని రాగం

శ్రీరామరక్ష అంటూ నీళ్ళుపోసి పెంచింది
దీర్ఘాయురస్తూ అంటూ నిత్యం దీవించింది
శ్రీరామరక్ష అంటూ నీళ్ళుపోసి పెంచింది
దీర్ఘాయురస్తూ అంటూ నిత్యం దీవించింది

నూరేళ్ళు..నూరేళ్ళు ఎదిగే బ్రతుకు అమ్మ చేతి నీళ్ళతో

నడక నేర్చుకుంది బ్రతుకు అమ్మ చేతి వేళ్ళతో

ఎవరు రాయగలరు అమ్మ అను మాటకన్నా కమ్మని కావ్యం

ఎవరు పాడగలరు అమ్మ అను రాగంకన్నా తీయ్యని రాగం

అమ్మేగా తొలిపలుకు నేర్చుకున్నా బాషకి

అమ్మేగా ఆదిస్వరం ప్రాణమనే పాటకి

ఎవరు రాయగలరు అమ్మ అను మాటకన్నా కమ్మని కావ్యం

ఎవరు పాడగలరు అమ్మ అను రాగంకన్నా తీయ్యని రాగం

https://www.youtube.com/watch?v=KO4-KRvz9Og

❖❖❖❖❖

## తెలుగు వాహిని మాసపత్రిక వార్షికోత్సవ సాహితీ సదస్సు

వాహినీ మాసపత్రికకు ప్రోత్సాహాన్నిస్తున్న పాఠకులు, రచయత/త్రులు, ఔత్సాహిక రచయిత/త్రులు, సాహితీప్రియులు కోసం ఒక సాహితీ సదస్సు నిర్వహిస్తున్నాము. సీట్లు పరిమితం కావున మీ స్పందన vahini.sydneytelugu.org ద్వారా లేదా శ్రీమతి విజయ గొల్లపూడి ఫోన్ నంబర్ 0438293687 పై జూన్ 2వ తేదీ లోగా తెలియచేయండి.

Venue:

Toongabbie 1st Scout Hall

99 Bungaree Road

Toongabbie
Time: 11am - 3pm
Lunch will be providee

❖❖❖❖❖

# సంగీత నాదామృతం

-డాక్టర్ పద్మ మల్లెల, సిడ్ని



క్రితం సంచికలో స్వర,జాతి మూర్ఛన విభాగం గురించి తెలుసుకున్నాం కదా ఇక 'సరిగమల' పేర్ల గురించి తెలుసుకుందాం.

స. — షడ్జం

రి. —— రిషభం

గ —— గాంధారం

మ —— మధ్యమం

ప —— పంచమం

ద. —— దైవతం

ని. —— నిషాదం

ఇక సంగీతంలో ఉపయోగించ బడే స్థాయి అంటే ఏమిటో తెలుసుకుందాం. మామూలుగా ఒక శృతిలో ప్రారంభించి పాడే లేక వాయించే మొదటి షడ్జం 'ఆధార షడ్జం' అనబడుతుంది. ఈ ఆధార షడ్జంతో ప్రారంభించ బడి మరల పైన షడ్జం వరకు విస్తరించిన 7 స్వరముల పరిధి మధ్య స్థాయిగా నిర్ణయంప బడింది. ఈ ఆధార షడ్జానికి క్రింద మంద్ర స్థాయి షడ్జం వరకు ఉన్న పరిధి 'మంద్ర స్థాయి' గా ఇక దానికి కూడా క్రింద స్థాయి అను మంద్ర స్థాయి అని చెప్పబడింది. ఇక ఇలాగే తార స్థాయి షడ్జం నుంచి అతి తారస్థాయి వరకు గల పరిధిని 'తారస్థాయి' గాను దానిపైన స్థాయిని 'అతి తారస్థాయి' గా, మొత్తం 5 స్థాయిలుగా నిర్దేశింప బడ్డాయి.

ఇక ప్రకృతి వికృతి స్వర విభాగం గురించి తెలుసుకుందాం. పైన పేర్కొన్న 7 స్వరాలలో 'స' మరియు 'ప'ఎటువంటి భేదం లేక స్థిరంగా ఉంటాయి కనుక ప్రకృతి స్వరాలుగా చెప్పబడ్డాయి. మిగిలిన 5 స్వరాలు వాటి భేదాలతో వికృతి స్వరాలుగా పేర్కొన బడ్డాయి. ఈ రకంగా అన్నీ భేదాలు కలిపి 7 స్వరాలకు 12 స్వరస్థానాలుగా విభజింప బడి అవి మళ్ళీ కొన్ని స్వరస్థానాలకు వేరే

పేరుతో మొత్తం మన కర్ణాటక సంగీత ప్రత్యేకత అయిన 16స్వరస్థానాలు రూపొందించ బడ్డాయి. అవి వరుసగా షడ్జం, శుద్ధ రిషభం, చతుశృతి రిషభం, షడ్స్ృతి రిషభం, శుద్ధ గాంధారం, సాధారణ గాంధారం, అంతర గాంధారం, శుద్ధ మధ్యమం, ప్రతి మధ్యమం, పంచమం , శుద్ధ దైవతం, చతుశృతి దైవతం, షడ్శృతి దైవతం, శుద్ధ నిషాదం, కైశికి నిషాదం మరియు కాకలి నిషాదం.

ఈ 16 స్వర స్థానాలు కేవలం మన భారతీయ సంగీతానికి మాత్రమే గల ఒక ప్రత్యేకత. ఈ స్వరస్థానాలు అనే పదాన్ని సామానులకు అర్థం అయేలా చెప్పుకోవాలంటే 16 musical frequencies అనమాట. కనుక డా. బాల మురళి గారి మాటల్లో చెప్పాలంటే ఏదైనా విషయం ఎక్కువ ఉన్నది ముందు నేర్చుకుంటే తక్కువ విషయం ఉన్నది సులభ మవుతుంది కదా! కనుక మన సంగీతంలోని ఎక్కువ musical frequencies గురించి తెలుసుకుంటే ప్రపంచం లోని ఏ సంగీత మైనా సులభంగా అవగతమవుతుంది. ఈ జ్ఞానమే ఆయనకు అత్యున్నత ఫ్రెంచి పురస్కారం 'చెవాలియర్' అవార్డును తెచ్చి పెట్టింది.

అయితే ఇది సంగీతం అంటే ఏదో ఒక పాట ఒక recording లో వినేసి ముందు సంచికలో చెప్పుకున్నట్టు స్వర, జాతి మూర్చనల భేదం తెలియ కుండా పాడే వాళ్ళకు వర్తించదు. దురదృష్టవశాత్తు technological advancement of science వల్ల ఈ కాలంలో ప్రతివారు internet ద్వారా విని ఏదీ తెలుసుకోకుండా నేర్చేసుకుని ఏం పాడుతున్నారో తెలుసుకోకుండా పాడేస్తూ లేక వాయిద్యాలమీద వాయించేస్తూ వారే పెద్ద సంగీతజ్ఞులని విర్రవీగుతూ దేవుడి దగ్గర పాడే మంగళహారతులే సంగీతమనుకునే సాంప్రదాయం బలపడి పోయి సంగీతం నిజంగా తెలిసిన వారికి అవమానకరంగా తయారవుతోంది. వేదం ఎలా అవహేళనకు గురవుతోందో, గణితశాస్త్రం ఎటువంటి ఇబ్బందులకు లోనవుతోందో అంతకన్న ఎక్కువ సంగీత శాస్త్రం మరియు నిజమైన సంగీతం ముందు సంచికలలో చెప్పుకున్న 'సమ్యగ్గీత మితి' సంగీతం అనే పరమ దైవదత్తమైన శాస్త్రం యొక్క పతనానికి దారితీస్తోంది. ఈ రోజులలో అందరికీ సంగీతం తెలుసు అనుకునే అతి కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఇటువంటి ధోరణులే ఈ వ్యాస సంకలనాలు రాయటానికి నాందీభూతమయింది. దీనివల్ల ఒక్కరు మారి నిజమయిన సంగీతం గురించి తెలుసుకోవాలనే జిజ్ఞాసను కలిగించినా కూడా ఈ వ్యాస పరంపర ఉపయుక్త మయినట్లు భావిస్తాను. ఇంకా చెప్పాలంటే ప్రస్తుత కాలంలో అన్ని దేశాలలో ప్రాచుర్యంలో ఉంటున్న music therapy అనే ప్రక్రియ మానవాళికి ఉపయోగ పడాలంటే ఇటువంటి తారతమ్యాలను తెలుసుకుని విద్య నభ్యసిస్తే అందరికీ శ్రేయస్కరంగా ఉంటుందన్న అభిలాష.ధన్యోహం.

ఇక ఇప్పుడు మోక్షము గలదా అనే త్యాగరాజ కీర్తన లో సంగీతము యొక్క ప్రాశస్త్యంచాలా చక్కగా వివరింపబడి ఉంది. ఆయన వివరణలో పరమేశ్వరుడి యొక్క సాక్షాత్కార సద్భక్తి మరియు సంగీత జ్ఞాన విహీనులకు మోక్షము లభించటం కష్టమని పేర్కొన్నారు. ఇక్కడ సంగీత జ్ఞానమంటే అందరూ విద్య నభ్యసించటం మంచిది. లేని ఎడల చక్కని జిజ్ఞాసతో సంగీతం విన్నప్పటికి కూడా మంచి ఉపయోగాలు కలుగుతాయి. ఆ వినాలనే ఆసక్తి కూడా పరమేశ్వర తత్వమే. అది కూడా మోక్ష దాయకమే. ఇదే పయిన ఉదహరించిన ఆవేదన. సంగీతాన్ని అవహేళన చేసే పోకడలు మాని ఈ కీర్తన చరణంలో చెప్పి నట్టు మోక్ష సాధనకు కలియుగంలో సులభమయిన మార్గం సంగీత మని తెలియ దగినది. మోక్షమంటే ఈ రోజులలోని

technological terms Lo చెప్పుకోవాలంటే చక్కని ఆరోగ్యం, చక్కని నడవడి ఇంకా ఎదుటివాడి లోని ప్రత్యేకతలను గుర్తించి అభినందించ గలిగిన సహృదయంగా గుర్తించ గలిగితే అదే మోక్ష మార్గం. ఇంకా ఈ కీర్తన యొక్క లోతులను వచ్చే సంచికలో తెలుసుకుందాం. సెలవు.

https://www.youtube.com/watch?v=o04JjuOsM4Y

❖❖❖❖❖

## సామెతలు

అందని ద్రాక్ష పళ్ళు పుల్లన - The grapes you can't eat are sour.

ఆలస్యం అమృతం విషం - A stich in time saves nine

పొరుగింటి పుల్ల కూర రుచి - Grass on the other side is greener

తూర్పు తిరిగి దండం పెట్టు - Tried everything, all we can do now is turn east and pray

ఇల్లలకగానే పండగ కాదు - if you have finished painting your home, it does not mean that the festival is over

❖❖❖❖❖

### పర్యాయపదాలు

ధనము = అర్ధము,ద్రవ్యము,విత్తము,స్వాపతేయము,రిక్థము,వసవు, హిరణ్యము,పైకము,ద్రవిణము,ద్యుమ్న ము,విభవము,రుక్థము,రూక,రొక్కము,విడిముడి,సొమ్ము

నగ = అలంకారము,ఆభరణము,కలాపము,పరిష్కారము,ప్రతిసరము,భాండము,భూషణము,తొడవురవణము,సొమ్ము

నమస్కరించు = కేల్మొగుచు,కొలుచు,ఎఱగు,చేమోడ్చు,చేతులుముకుళించు,ప్రణమిల్లు,నమించు,అయిదుపదిచేయు.

## ఎవరి "జాతక పిచ్చి" వారిదే......

---వంగూరి చిట్టెన్ రాజు , హ్యూస్టన్, టెక్సాస్

అప్పుడెప్పుడో నేను పుట్టినప్పుడు మా తాత గారు వెనువెంటనే రాజమండ్రీలో ఉండే సోమయాజులు గారు అనే ఒకానొక పేరున్న జ్యోతిష్కుడి  గారి చేత నా జాతకం వ్రాయించారు. అప్పుడేమయిందో నాకు తెలియదు కానీ ఆయన నా పుట్టిన తేదీ ఫలానా హిట్లర్ ఆత్మహత్య చేసుకున్న సుదినం అనీ, పుట్టిన సమయం "సూర్యాస్తమయాది ఆరు గంటల శుభ ఘుడియలు" అని వ్రాసి, ఎందుకో దాన్ని కొట్టేసి "సూర్యోదయాది ఆరు గంటల 'భశుం' విఘుడియలు" అని వ్రాసి, చక్రం వేసి జాతక ఫలాలు వ్రాసి మా తాత గారికి పంపించారు. అప్పుడు మా తాత గారికి అనుమానం వచ్చి ఈ నలుసు వెధవ జీవితం ఎలా ఉంటుందో స్పష్టంగా చెప్పండి అని యాజులు గారిని నిలదీశారుట. "మీ మనవడు కోటీశ్వరుడైనా అవుతాడు. లేదా జైలుకైనా వెళ్తాడు" అని ఆయన నన్ను త్రిశంకు స్వర్గ జాతకుడిగా అభివర్ణించి, మా తాత గారు క్లారిఫికేషన్స్ అడిగే లోపుగా ఎందుకైనా మంచిదని ఆ సోమయాజులు గారు స్వర్గస్తులయ్యారుట. ఇంతకీ "నేను సూర్యోదయం తరవాత పుట్టానా, లేక సూర్యాస్తమయం తరువాత సాయంత్రం పుట్టానా" అని నేను దిక్కు తోచనప్పుడల్లా వాపోతుంటే  "ఏ రాయి అయితేనేం పళ్ళు రాలగోట్టుకోడానికి .." అనే సామెత మా క్వీన్ విక్టోరియా గుర్తు చేసుకుంటూ ఉంటుంది. పైగా ఈ ప్రసక్తి వచ్చినప్పుడల్లా "అవును మరి నువ్వు ఉన్నది త్రిశంకు స్వర్గమే కదా, జైల్లో ఉన్న వాళ్ళు కూడా కోట్లు వేసేసుకుని, టై కట్టేసుకుని కోటీశ్వరుల్లాగా చెలామణీ అయిపోయే అమెరికాలో ఉన్నా సాహిత్యం కోతలూ, కూతలూ తప్ప లక్షలూ లేవు, కోట్లూ లేవు, అంతా చిల్లర బతుకే, ఏం చేస్తాం. ఎవరికీ ఎంత ప్రాపం ఉంటే అంతే! " అని కూడా నిట్టూరుస్తూ ఉంటుంది మా క్వీన్ విక్టోరియా. పుట్టి ఇన్నేళ్ళయినా నేను కోటీశ్వరుడిని అయ్యే ప్రాప్తం కానీ, జైలుకి వెళ్ళే వాలకం కానీ, పోనీ రెండూ కలిపి కోట్లు సంపాదించాక సరిగ్గా పన్ను కట్టలేదు అని ట్రంపు గారు నన్ను పట్టుకుని జైల్లో పెట్టే సూచనలు కానీ ఎక్కడా లేవు.

మా హైస్కూల్ రోజుల్లో చంటి గాడు అనే ఒక ఫ్రెండు ఉండే వాడు. వాడు ఒక రోజు జాతకాల మీదా, హస్త సాముద్రికం మీదా అర డజను పుస్తకాలు పట్టు కొచ్చి "వీటిల్లో ఏది బెటర్ గురూ?" అని అడిగాడు. ఇంత చిన్న వయస్సులో నీకు ఇంత సీరియస్ సబ్జెక్ట్స్ ఎందుకురా? అని నేను అడగగానే "పిచ్చి వెధవా...సబ్జెక్ట్స్ మీద కాదోయ్ మన ఇంట్రస్టూ...ఏ సబ్జెక్ట్ అయితే అమ్మాయిలు మన కేసి కళ్ళార్పకుండా చూస్తారూ అనేదే పాయింట్ " అని  వాడు అసలు విషయం బైట పెట్టాడు. అప్పుడు నేను అన్ని జాతక శాస్త్రాలు కూలంకషంగా పరిశీలించి అన్నింటి లోకీ హస్త సాముద్రికం బెస్ట్ రా అని సలహా ఇచ్చి, ఇద్దరం ఆ శాస్త్రం తాలూకు తెలుగు, ఇంగ్లీషు పుస్తకాలు చదివేసి, ప్రాక్టీసు మొదలుపెట్టాం. ఒక ఏడాది తిరిగాక లెక్కలు వేసుకుంటే ఆ వెధవ మనసారా గంట పైగా పట్టుకుని, సున్నితంగా చేతులు రుద్దుతూ అవాకులు, చెవాకులూ వాగిన జాతకాల తాలూకు అమ్మాయిలు వంద మంది ఉంటే, నా లిస్టులో అర డజను కూడా లేవు.  నేను వెనువెంటనే హస్త సాముద్రికం కూడా నా జాతకానికి సరిపోదు అని తెలుసుకుని ఆ పుస్తకాలు  నీకిచ్చేస్తాను తీసుకోరా అని చంటి గాడికి ఇచ్చెయ్యబోతే వాడు వెధవ నవ్వు నవ్వి "ఇక నాకు ఈ చచ్చు పుస్తకాలు ఎందుకురా. అమ్మాయిల చేతులు తనివి దీరా ముట్టుకునే పని బాగానే జరుగుతోందిగా" అని నవ్వేసి"  "సాయంత్రం పార్కులో రాధని కలుసుకోవాలి. అక్కడికి వచ్చావో చంపేస్తాను."  అని విజయ గర్వంతో నిష్క్రమించాడు.

నిజానికి నాకు ఎప్పుడూ జాతకాల మీద అంత నమ్మకం లేదు. కానీ ఈ జాతకాల విషయం లో లేటెస్ట్ గా ఇటీవల హైదరాబాద్ వెళ్ళినప్పుడు ఒక కొత్త రకం ట్విస్ట్ వచ్చింది. అదేమిటంటే నాకు తెలిసీ ఈ జాతకాలు చెప్పే వాళ్ళు అందరూ ఎగ నామాలు, అడ్డ నామాలు పెట్టుకునే పురుష పుంగవులే. చాలా మంది టీవీలలో కనపడే వారే. కానీ ఒకావిడ జాతక శాస్త్రంలో డజన్ల కొద్దీ డిగ్రీలు సంపాదించుకుని జాతకం చెప్పడం "అరగంటకి అరవై డాలర్లు" లాంటి ఒక బిజినెస్ ప్రాతిపదిక మీద సమాజ సేవ చేస్తోంది అని ఎవరో చెప్పగా నాకు అబ్బురం అనిపించింది. "సరే, ఇదేదో కూడా చూద్దాం" అని ఆవిడని కాంటాక్ట్ చెయ్యగానే ఆవిడ ఎంతో దయదలిచి, ముందుగా నా పుట్టుక వివరాలు పంపిచేటట్టు, తరువాత నాకు సమయం కేటాయించి ఎప్పుడు ఎక్కడ కలుసుకోవాలో వివరాలు ఇచ్చుటా వగైరాలు టక టకా జరిగాయి. ఆ నిర్ణీత సమయంలో నేను ఆవిడ ఆఫీసులో ..అవును..ఆవిడ ఇల్లు కాదు – ఎస్ట్రోలజీ ఆఫీసు " లో అడుగుపెట్టగానే అన్ని గోడల మీదా ఆవిడ సత్కారాల ఫోటోలు చూసి ఆశ్చర్య పోయాను. అంటే ఆవిడ హై టెక్ ఏస్ట్రాలజర్స్ అనమాట. అవన్నీ చూసి ఆహా మన పవిత్ర భారత దేశము ఎంత పురోగమించినదో అని మహదానంద పడ్డాను.

ఇక నా దగ్గర నుంచి ముందే ఆవిడకి నా పుట్టుక వివరాలు అందాయి కాబట్టి నేను వెళ్ళగానే ఆవిడా, మరియూ ఆవిడ భర్త గారూ నా రాక కోసం ఎదురు చూస్తూ ఉన్నారు. నన్ను చూడగానే ఆవిడ, "మీ చొక్కా బావుంది సార్" అని నన్ను పొగిడి , కుర్చీలో కూచోమని మర్యాదగా చెప్పి, అప్పటికే భర్త గారు ప్రింట్ చేసి ఇచ్చిన నా జాతకం కాగితాల కేసి ఒక సారీ, నా కళ్ళలోకి ఒక సారీ చూసి "అవి తీసెయ్యండి" అంది. "ఓహో, ఇదా సంగతీ" అనుకుని నేను నా కళ్ళజోడు తీసేసి ఆ అమ్మాయి కళ్ళలోకి అదోలా చూసాను. ఎందుకంటే, బొట్లూ, విభూతులూ పెట్టుకునే ఆషా ఢభూతులనే అప్పటి వరకూ చూసాను కానీ ఇంత అందమైన అమ్మాయిలు ఈ జాతకాలు చూసే డిపార్ట్ మెంట్ లో ఉంటారని నేను ఊహించ లేదు.

"అది కాదు.. అదీ" అని ఆ సుందర జాతకాంబ అనగానే నాకు చెమట్లు పట్టాయి. ఎందుకంటే సరిగ్గా అదే సమయంలో నేను ఒక చేత్తో అమెరికా వారి కోసం తైవాన్ వారు కుట్టిన నా చొక్కా కాలర్ సవరించుకుంటూ, రెండో చేత్తో సెర్వ్స్ గాచొక్కా పై బొత్తాం నలిపి అవతల పారేస్తున్నాను. హారినీ, ఈ సుందరాంగి బహుశా పుట్టు మచ్చల శాస్త్రంలో ప్రవీణురాలు అయిఉంటుందని నేను అనుకుని కేవలం నా ఛాతీ మీద ఉన్న చినా. పెద్దా పుట్టమచ్చలని ఆవిడకి చూపించి, జాతక రీత్యా వాటి ప్రభావాలని నా శేష జీవితం పై ..అనగా మరో పదేళ్ళు....ఎలా ఉంటుందీ అని తెలుసుకునే సదుద్దేశంతోటీ కేవలం ఆవిడ కోరిక మీదనే, ఆవిడ మెచ్చుకున్న చొక్కా బొత్తాలు విప్పడం మొదలు పెట్టాను. మొదటి బొత్తాం విప్పినప్పుడు ఆవిడ హావభావాలు పరవా లేదు కానీ, రెండో బొత్తాం కూడా విప్పుతున్నప్పుడు ఆ జాతకమ్మ హాహా కారాలు చేయుట, పక్క గదిలో నుంచి పరిగెత్తుకొచ్చిన పడుచు మొగుడు కారాలు, మిరియాలు నూరుట అర క్షణం లో జరిగిపోయాయి. నేనునూ సముచితంగా బిత్తర పోయి, విషయం గ్రహించిన వాడినై, నోరు మూసుకుని అప్పటి వరకూ విప్పిన రెండు బొత్తాలూ మళ్ళీ వాటి కన్నాలలోకి తోసేశాను. అప్పుడు ఆవిడ శాంతించి నా చేతి వేళ్ళకి ఉన్న రెండు ఉంగరాలనీ చూపించి "నేను తీసెయ్యమని కోరినది ఆ ఉంగరాలని ఎన్నారై గారూ" అని క్లారిఫికేషన్ ఇచ్చింది. అది విని ఆ మొగుడు గారు కూడా శాంతించి మడత పెట్టిన తన చొక్కా చేతులు మళ్ళీ యధాస్థానంలో పెట్టి, "మీకు తెలియదేమో, మా ఆవిడ రాళ్ళ స్పెషలిస్టు. మీరు పెట్టుకున్న ఉంగరాలలో ఉన్న రాళ్ళు మీ జాతకానికి పడవు, అవి తీసేసి ఆవిడ చెప్పినవి మాత్రమే ధరించండి" అనేసి డాక్టర్ ఆఫీసులో డాక్టరూ, పేషెంటూ తప్ప ఇతరులు ఉండకూడదు అనే అమెరికా సిద్ధాంతాన్ని పాటిస్తూ నిష్క్రమించాడు.

ఆ తరువాత అర గంట లోనూ నా జాతకానికి బాగా పడి, నన్ను త్రిశంకు స్వర్గం నుంచి ప్రమోషన్ తెప్పించే కొత్త ఉంగరాలకీ, ఏక ముఖి రుద్రాక్ష మాలకీ తదితర వస్తువులకీ లక్ష రూపాయలు ముడుపు చెల్లించుకున్నాను. పైగా వాస్తు శాస్త్ర రీత్యా ఆ వెధవ పక్కింటి వాడి బెడ్ రూము మా బెడ్ రూమ్ వేపు వక్రంగా చూస్తోంది కాబట్టి వాడి పడక గదిని ఆగ్నేయం లోంచి ఈశాన్యం లోకి మారిస్తే వాడి దుష్ట ప్రభావం మా మీద పడకుండా ఉండును అనీ, మా బెడ్ రూము ఏకంగా, పూర్తిగా పడగొట్టేసి ఆరు నెలలు ఆరు బయట పడుకోవడం కూడా చేస్తే వాస్తు దోషాలు పరిష్కారం అవుతాయి అనీ సలహా ఇచ్చింది. పక్కింటి వాడి పడక గది పడగొట్టడం మాట ఎలా ఉన్నా, అమెరికాలో అవి దొరకవు కాబట్టి నేనూ, మా క్వీన్ విక్టోరియా నులక మంచాలు వేసుకుని ఆరు బయట పడుకునే అవకాశం లేదు కాబట్టి ఆవిడ సూచన ప్రకారమే పాతిక వేలు పెట్టి "స్పెషల్ డీలక్స్ వాస్తు దోష పరిహార యంత్రం"కూడా కొనుక్కుని "ఇక నా జీవితానికి ఢోకా లేదు" అని సంతోషంగా అమెరికాలో అడుగు పెట్టాను.

ఈ వివరాలన్నీ చెప్పగానే అగ్గి మీద గుగ్గిలం అయిపోయి ఆ జాతకమ్మకి వాట్సాప్ లో ఫోన్ చేసి "ఇదేం బాగా లేదు. అసలు జాతకమూ, వాస్తూ, రంగు రాళ్ళు , రుద్రాక్షలూ అంటూ అంత డబ్బు మా ఆయన చేత ఖర్చు పెట్టించేశారు. అసలు ఇవన్నీ ఎవరు చెప్పారు మీకూ, హన్నా" అని నిలదీసింది మా క్వీన్ విక్టోరియా. ఆ జాతకాలమ్మాయి ఏం చెప్పిందో తెలియదు కానీ మా విక్టోరియా రాణీ మొహం వెల వెల పోతూ తూలిపడబోతూ ఉంటే "ఏమయిందీ" అని నేను కంగారుగా అడిగాను. "ఆవిడదీ రాజమండ్రీట, ఆవిడ తాత గారు సోమయాజుల గారు రాసిన పుస్తకాలు చదువుకుని అన్ని జాతక శాస్త్ర రహస్యాలూ నేర్చుకుందిట." అంది మా ఆవిడ గద్గద స్వరంతో.

నేనూ, మా క్వీన్ విక్టోరియా కలిసి మెలిసి ధబీమని ఒకే సారి తూలి కింద పడడం ఇదే మొదటి సారి.

❖❖❖❖❖

www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003

❖❖❖❖❖

# గుప్పిట్లో ఛందస్సు

శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్



లఘువు: పొట్టి అక్షరాలు. ఉదా: క, ల, ప, క్త, ప్ప, క్ర మొదలైనవి. ఋ త్వంతో కూడినవి. ఉదా: కృతి లో కృ. కాని కృష్ణుడు లో కృ గురువు అవుతుంది. ఎందుకంటే కృ తరువాత ద్విత్వాక్షరమైన ష్ణు వచ్చింది కనుక. తేల్చి పలికే రేఫకు ముందున్న అక్షరాలు. ఉదా: కద్రువ, అద్రి మొదలైనవి. లఘువుకు గుర్తు: I

గురువు: దీర్ఘమైన (పొడుగు) అక్షరాలు. ఉదా: కా, లా, పా. మరిన్నీ, ఒత్తున్న అక్షరాలకు ముందు వచ్చే అక్షరాలు. ఉదా: రక్తి లో ర గురువు అవుతుంది. అభ్యాసము లో అ మరియు భ్యా గురువులు. పూర్ణానుస్వారంతో కూడిన అక్షరాలు. ఉదా: రం, యం, తం మొదలైనవి. పొల్లులతో కూడిన అక్షరాలు. ఉదా: నిన్, గల్, రన్ మొదలైనవి. విసర్గలతో కూడినవి. ఉదా: అంతఃపురము లో అం, తః గురువులు. ఐత్వంతోను, ఔత్వం తోను వున్న అక్షరాలు. ఉదా: కౌపీనము, కైలాసము లలో కౌ మరియు కై గురువులు. గురువుకు గుర్తు: U

గణములు: కొన్ని అక్షరములు కలిసి గణములు అవుతాయి. గణాలకు పేర్లు ఉన్నాయి. అవి: యగణం, మగణం, తగణం, రగణం, జగణం, భగణం, నగణం, సగణం. ఇవి మూడేసి అక్షరాలు గలవి. రెండేసి అక్షరాల గణాలు: గగ, గల, లల, లగ. ఒక లఘువు, ఒక గురువు ఉన్న లగ ను వగణం అని కూడా అంటారు. ఒక గురువు, ఒక లఘువు ఉన్న గల ను హగణం అని కూడా అంటారు. ఏకాక్షర గణాలు: లఘువు, గురువు. ఐతే ఈ గణాలను ఎలా గుర్తించాలి అన్నదానికి ఒక సులభమైన మార్గం సూచింపబడింది. ''యమాతారాజభానసలగం''. ఇది ఛందస్సు నేర్చుకునే వారికి చాలా విలువైన వాక్యం.

ఎలాగో చూడండి. యగణం లో ఎన్ని లఘువులు, ఎన్ని గురువులు వుంటాయో ఈ వాక్యం చూడగానే తెలిసిపోతుంది.

యమాతా అంటే IUU. (య - లఘువు, మా - గురువు, తా - గురువు). అంటే యగణం ఒక లఘువు, రెండు గురువులతో కూడి వుంటుంది.

అలాగే మిగిలిన అన్ని గణాలను మీరు గుర్తించగలరు.

మగణంః మాతారా - UUU - మూడు గురువులతో కూడి వున్నది.

తారాజా - UUI - రెండు గురువులు, ఒక లఘువు తో కూడి వున్నది.

రాజభా - UIU - గురువు, లఘువు, గురువు తో కూడి వున్నది.

జభాన - IUI - లఘువు, గురువు, లఘువు తో కూడి వున్నది.

భానస - UII - గురువు, లఘువు, లఘువు తో కూడి వున్నది.

నసల - III - మూడు లఘువులతో కూడి వున్నది.

సలగం - IIU - రెండు లఘువులు, ఒక గురువు తో కూడి వున్నది.

నాలుగు అక్షరాల గణాలుః

నలము - IIII - నాలుగు లఘువులతో కూడి వున్నది.

నగము - IIIU - మూడు లఘువులు, ఒక గురువుతో కూడి వున్నది.

సలము - IIUI - రెండు లఘువులు, ఒక గురువు, ఒక లఘువు తో కూడి వున్నది.

గణాలలో ఇంద్రగణములు, సూర్యగణములు అని ఉన్నాయి.

ఇంద్రగణములు - నల, నగ, సల, భ, ర, త గణములు.

సూర్యగణములు - గల, న గణములు.

ప్రాసః పద్యము యొక్క ప్రథమ పాదము యొక్క రెండవ అక్షరము ఏ హల్లు వుందో, మిగిలిన అన్ని పాదముల యొక్క రెండవ అక్షరములు ఆ హల్లే వుండాలి.

ప్రాసాక్షరము ద్విత్వమైతే అన్ని పాదములలోని రెండవ అక్షరము ద్విత్వమే వుండాలి. అలాగే సంయుక్తాక్షరమైతే అన్ని పాదములలోని రెండవ అక్షరము సంయుక్తాక్షరమే అయి వుండాలి.

ప్రాస పూర్వాక్షరము (అంటే పద్యపాదము యొక్క మొదటి అక్షరము గురువైతే అన్ని పాదములలోను మొదటి అక్షరము గురువై వుండాలి. అలాగే మొదటి అక్షరము లఘువైతే అన్ని పాదములలోను లఘువే వుండాలి.

ప్రాసాక్షరము పూర్ణబిందుపైతే అన్ని పాదములలోని రెండవ అక్షరము పూర్ణబిందువే వుండాలి.

ద కు ధ కు, ద కు థ కు, ఱ కు ర కు, న కు ణ కు, ల కు ళ కు ప్రాస కుదురుతుంది. ఉదా: మొదటి పాదములోని రెండవ అక్షరము ల అయివుంటే మిగిలిన పాదాలలోని రెండవ అక్షరము ల గాని ళ గాని వుండవచ్చును.

యతి: పద్య పాదము లోని మొదటి అక్షరానికి, అదే పాదములోని మరొక గణము యొక్క మొదటి అక్షరానికి యతినియమం వున్న చోట యతి కుదరాలి. అది పద్యలక్షణాలు చెప్పుకునేటప్పుడు వివరిస్తాను.

యతి మైత్రి ఈ ఈ అక్షరాలకు కుదురుతుంది.

1. అ, ఆ, ఐ, ఔ, హ, య, అం.
2. ఇ, ఈ, ఎ, ఏ, ఋ.
3. ఉ, ఊ, ఒ, ఓ.
4. క, ఖ, గ, ఘ, క్ష.
5. చ, ఛ, జ, ఝ, శ, ష, స.
6. ట, ఠ, డ, ఢ.
7. త, థ, ద, ధ.
8. ప, ఫ, బ, భ, వ.
9. న, ణ.
10. ర, ఱ, ల, ళ.
11. పు, ఫు, బు, భు, ము.
12. క ఖ గ ఘ ఙ - ఒక వర్గము. చ ఛ జ ఝ ఞ - ఒక వర్గము. ట ఠ డ ఢ ణ - ఒక వర్గము. త థ ద ధ న - ఒక వర్గము. ప ఫ బ భ మ - ఒక వర్గము. ప్రతి వర్గములోను చివర వున్న అనునాసికమునకు ముందు వున్న నాలుగు అక్షరాలతో, అవి పూర్ణబిందు పూర్వకములైతే యతి చెల్లుతుంది. ఉదా: త - న వర్గములోని అనునాసికమైన నకు కంద లోని దకు యతి చెల్లుతుంది. ఉచ్చారణ పరంగా కంద ను కన్ ద లా పలకవచ్చును. అందువలన కన్ లోని న కు కంద లోని దకు యతి చెల్లుతుంది. అలాగే మ కు పూర్ణబిందుపైన య ర ల వ శ ష స హ లతో యతి కుదురుతుంది. ఉదా: మయం ను మయమ్ అని పలకవచ్చును. కనుక మ కు య కు యతి చెల్లుతుంది.
13. యతి స్థానంలో గాని, యతి మైత్రి స్థానంలో గాని సంయుక్తాక్షరముంటే, అందులో ఏ ఒక్క అక్షరానికి యతి చెల్లినా సరిపోతుంది. ఉదా: క్ష్మ కు క ష మ లలో ఏ అక్షరమునకైనా యతి కుదర్చ వచ్చును.

14.ఋ కారములో వున్న హల్లులకు యతి కుదురుతుంది. ఉదా॥ ద కి గ కి యతిమైత్రి లేకపోయినా దృ కి గృ కి యతి కుదురుతుంది.

15.హల్లులకి యతి కుదర్చేటప్పుడు హల్లుకి, దానిపై నున్న అచ్చుకి కూడా యతిమైత్రి పాటించాలి. ఉదా॥ తు కి ఒ కి యతి చెల్లదు. త + ఒ లో ఉన్న త కి కూడా యతి కుదర్చాలి. అంటే తొ అని వుంటే తొ, దొ, థొ, ధొ లతో మాత్రమే యతి కుదురుతుంది.

ప్రాసయతి నియమము॥ పాదమందలి మొదటి అక్షరమునకు, యతిమైత్రి స్థానములో నున్న అక్షరమునకు యతి కుదుర్చుటకు బదులు, పాదమందలి రెండవ అక్షరమునకును, యతిమైత్రి తరువాతి అక్షరమునకును ప్రాస కుదుర్చుటను ప్రాసయతి అందురు. కొన్ని పద్యాలలో యతికి బదులు ప్రాసయతి వాడవచ్చును అని వుంటుంది. అప్పుడు ఈ నియమాన్ని పాటించవచ్చును. ఉదా॥ తేటగీతి, ఆటవెలది, సీసము మొదలగు పద్యములలో ప్రాసయతి వాడ వచ్చును. ఉదా॥ వేడిగిన్నె చురక వాడిగా తగలగా - అన్న పాదంలో వే కి వా కి యతి కుదరదు. కాని వేడి కి వాడి కి ప్రాసయతి కుదురుతుంది.

ఇక పద్యాల విషయానికొద్దాము. సాధారణంగా ప్రతి పద్యానికి నాలుగు పాదాలు వుంటాయి. (పాదాలు అంటే వరసలు) ప్రతి పాదంలోను గణాలు వుంటాయి. పద్యలక్షణాలను జాగ్రత్తగా నేర్చుకుంటే మనం పద్యాలను సులభంగా వ్రాయడానికి వీలవుతుంది.

పద్యాలలో వృత్తములు, జాతులు, ఉపజాతులు వుంటాయి. చంపకమాల, శార్దూలము మొదలైనవి వృత్తములు.

కందము, ద్విపద - జాతులు.

ఆటవెలది, సీసము, తేటగీతి - ఉపజాతులు.

ఇప్పుడు పద్యలక్షణాలను నేర్చుకుందాము.

కందపద్యము॥ ఈ పద్యానికి నాలుగు పాదాలు.

ప్రతిపాదంలోను అక్షరాల సంఖ్యకు నియమం లేదు.

మొదటి, మూడవ పాదాలలో మూడేసి గణాలు వుండాలి.

రెండవ, నాలుగవ పాదాలలో ఐదేసి గణాలు వుండాలి.

భ, జ, స, నల, గగ - ఈ ఐదు గణాలను మాత్రమే వాడాలి.

బేసి గణం జగణం కాకూడదు. అంటే 1,3 పాదాలలో 1, 3 గణాలు, 2, 4 పాదాలలో 2, 4 గణాలు జగణం కాకూడదు.

2,4 పాదాలలో అంతంలో గురువు వుండాలి.  అంటే ఈ పాదాలలో చివరి గణం గగ కాని సగణం కాని వుండాలి.

ప్రాసనియం పాటించాలి.  ప్రాసయతి పనికిరాదు.

యతిమైత్రి 2,4 పాదాలలో మొదటి అక్షరానికి, నాలుగో గణం మొదటి అక్షరానికి కుదరాలి.

అన్ని పాదాలలో మొదటి అక్షరాలు అన్నీ హ్రస్వాలు గాని, అన్నీ దీర్ఘాలు గాని అయివుండాలి.  అంటే మొదటి పాదం మొదటి అక్షరం లఘువు అయితే అన్ని పాదాలలోని మొదటి అక్షరం లఘుపే అయి వుండాలి.  అలాగే గురువు అయితే, అన్నీ గురుపే వుండాలి.

2,4 పాదాలలో మూడవ గణం తప్పనిసరిగా జగణం కాని నలము కాని కావాలి.

తేటగీతిః

ప్రతిపాదం లోను 1 సూర్యగణం, 2 ఇంద్రగణాలు, 2 సూర్యగణాలు వుండాలి. యతిమైత్రి ప్రతిపాదం మొదటి అక్షరానికి, 4వ గణం మొదటి అక్షరానికి వుండాలి.  ప్రాసయతి లేదు.

ఆటవెలదిః

1,3 పాదాలలో 3 సూర్యగణాలు, 2 ఇంద్రగణాలు వుండాలి.

2,4 పాదాలలో 5 సూర్యగణాలు వుండాలి.

యతిమైత్రి ప్రతి పాదం మొదటి అక్షరానికి, 4వ గణం మొదటి అక్షరానికి వుండాలి.

ప్రాసయతి లేదు.

సీసం:

నాలుగు పాదాలు వుంటాయి.

6 ఇంద్రగణాలు, 2 సూర్యగణాలు వుండాలి.

యతి ప్రతి పాదం మొదటి అక్షరానికి, 3,5,7 గణాల మొదటి అక్షరానికి వుండాలి.

ప్రాస- యతి వుంటే ప్రాస అక్కర్లేదు.  లేనిచో 1,3,5,7 గణాల రెండవ అక్షరాలకు ప్రాస వుండాలి.

సీసం క్రింద ఆటవెలది గాని, తేటగీతి గాని, కంద పద్యం గాని వుండాలి.

చంపకమాలః

ప్రతిపాదానికి 21 అక్షరాలు వుంటాయి.  నాలుగు పాదాలు వుండాలి.

ప్రతిపాదం లోను న జ భ జ జ జ ర గణాలు వుండాలి.

యతి ప్రతిపాదం మొదటి అక్షరానికి, 11వ అక్షరానికి వుండాలి.

ప్రాస నియమం వున్నది.

ఉత్పలమాలః

ప్రతిపాదానికి 20 అక్షరాలు వుంటాయి.  నాలుగు పాదాలు వుండాలి.

ప్రతిపాదం లోను భ ర న భ భ ర వ గణాలు వుండాలి.

యతి ప్రతిపాదం మొదటి అక్షరానికి, 10వ అక్షరానికి వుండాలి.

ప్రాస నియమం వున్నది.

శార్దూలము:

ప్రతిపాదానికి 19 అక్షరాలు వుంటాయి.

ప్రతిపాదంలోను మ స జ స త త గ గణాలు వుండాలి.

యతి ప్రతిపాదం మొదటి అక్షరానికి, 13వ అక్షరానికి వుండాలి.

ప్రాస నియమం వున్నది.

మత్తేభము:

ప్రతిపాదానికి 20 అక్షరాలు వుంటాయి.

ప్రతిపాదం లోను స భ ర న మ య వ గణాలు వుండాలి.

యతి ప్రతిపాదం మొదటి అక్షరానికి, 14వ అక్షరానికి వుండాలి.

ప్రాస నియమం వున్నది.

మత్తకోకిల:

ప్రతిపాదానికి 18 అక్షరాలు వుంటాయి.

ప్రతిపాదం లోను ర స జ జ భ ర గణాలు వుండాలి.

యతి ప్రతిపాదం మొదటి అక్షరానికి 11వ అక్షరానికి వుండాలి.

ప్రాస నియమం వున్నది.

తరళము:

ప్రతిపాదానికి 19 అక్షరాలు వుంటాయి.

ప్రతిపాదం లోను న భ ర స జ జ గ గణాలు వుండాలి.

యతి ప్రతిపాదం మొదటి అక్షరానికి, 12వ అక్షరానికి వుండాలి.

ప్రాస నియమం వున్నది.

మరెందుకాలస్యం?  పద్యరచన మొదలు పెట్టండి.

❖❖❖❖❖

# ప్రశ్నల ప్రయాణంలో ప్రగతికి మార్గాలు

శ్రీ అమరనాధ్ జగర్లపూడి, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్



మనం ఏదైనా పని చేస్తున్నా, చూస్తున్నా, వింటున్నా వాటి తాలూకా కలిగే ప్రేరణల వలన మన మదిలో ఎన్నో ఆలోచలను ప్రశ్నల రూపంలో ఉత్పన్నమై వాటికి సంభందించిన సమాధానల కోసం మనసు తహ తహ లాడుతూ వుంటుంది. నిజంగా ప్రతి ఒక్కరికి ఇది ఆహ్వానించ తగ్గ పరిణామమే. ఎందుకంటె సమాధానం దొరకని ప్రశ్న మనసును వేధిస్తూ చికాకు పరుస్తూనే వుంటుంది. సమాధానం దొరికిన ప్రశ్న వలన అవగాహన పెరగటమే కాదు మనసు ఏంతో ఆనందంగా ఆత్మవిశ్వాసంతో తొణికిసలాడుతూ వుంటుంది నిజమే కదా !

ఆదిమానవ సమాజం నుండి ఆధునిక మానవుడి వరకు రాతి యుగాల నాటి రాతి పనిముట్ల నుండి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వరకు సాగిన, సాగుతున్న పురోగమనం వెనుక వున్న పునాదులు మానవుని మెదడులో అనుక్షణం మెదిలే ప్రశ్నలే అంటే అతిశయోక్తి కాదు. మెరిసే మెరుపులు,ఉరిమే ఉరుములు,వర్షించే మేఘాలు,భయంకర ధ్వనులతో పడే పిడుగులు,దావాలనాలతో మండే అడవులు ఇలా ప్రకృతితో జరిగిన మానవుని రక్షణ పోరాటం తర తరాలుగా పరం పరలుగా ఎన్నో ఎన్నెన్నోమానవ జీవన అభివృద్ధికి దోహదపడే ఆవిష్కరణలకు బీజాలు వేసాయి. వీటన్నిటి వెనక వున్న మానవ జీవన మనుగడకు దిక్సూచి ప్రశ్నేఅని చెప్పక తప్పదు!

ప్రశ్న అనే దానికి ఎందుకంత ప్రాముఖ్యత అంటే బాల్యం నుండి జీవిత చరమదశ వరకు ప్రతి రోజూ ఎన్నో సందేహాలతో రోజు ప్రారంభమయ్యి వాటి పై అవగాహన పెంచుకుంటూ జీవనయాత్ర కొనసాగుతూ వుంటుంది. ముఖ్యంగా జీవితంలోనేర్చుకోవాల్సిన విషయాలు నేర్చుకుంటూ జీవితాన్ని విజయవంతంగా నడపాలంటే ప్రతి సందర్భంలో చేసే పని పట్ల లేదా చేయబోయే పని పట్ల అవగాహన అవసరం. ముఖ్యంగా విద్యార్ధి దశ నుండే తమ చదువులకు సంబంధించి ప్రశ్నద్వారా పురోగమనం సాధించటం అనేది అవసరమైన విషయం అందుకే ప్రశ్నఅనేది మనిషిలో జ్ఞానం పెంచటమే కాదు తెలిసికోవాల్సిన విషయం పట్ల స్పష్టత ,ఖచ్చితత్వం, జ్ఞానం మరియు మన భవిష్యత్ పురోగమనానికి ఉపయోగకరంగా ఉంటుంది. సహజంగానే చిన్నతనం నుండే ప్రతి వారికి ప్రశ్నించే తత్త్వం అలవడుతుంది తన చుట్టూ వుండే పరిసరాల గురించి,పరిసరాలలో జరిగే సంఘటనల గురించి తెలుసుకోవాలని ఉంటుంది. అందుకే చిన్న పిల్లల మదిలో మెదిలే ప్రశ్నలకు పెద్దలు చక్కని సమాధానాల ద్వారా వారిలో జ్ఞానం పెంచే ప్రయత్నాలు చేసి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి. ప్రశ్నకు సరియైన సమాధానం లేకపోతె జీవితమే ప్రశ్నార్ధకంగా మిగిలి పోతుంది!

ప్రశ్న అడగటానికి కొందరు సిగ్గు పడతారు మరికొందరు భయపడతారు కారణం ఇతరులు మనకేమి తెలియదని అనుకుంటారేమోనని! ఇక్కడ ప్రతి ఒక్కరూ ప్రధానంగా గుర్తుంచుకోవాల్సింది మనం అడిగే ప్రశ్న ఒక్కొక్కసారి ఇత్రరుల సందేహాలను కూడా నివృత్తి చేస్తుంది. అందుకనే విద్యార్థి దశ నుండే మనం చదివే చదువుల పట్ల లేదా ఆడే ఆటల పట్ల అవగాహన పెంచుకోవాలంటే ప్రశ్నించాల్సిందే మరి! ప్రశ్నించటం ద్వారా విద్యార్థి అవగాహన పెరగటమే కాదు ప్రశ్నకు సమాధానం చెప్పే ఉపాధ్యాయుడి నిపుణత ఇంకా పెరుగుతుంది. ఎందుకంటె సబ్జెక్టు పట్ల లోతైన విశ్లేషణ ఉపాధ్యాయుడు చేయాలి కాబట్టి. గతంలో ఉపాద్యాయులు మరుసటి రోజు తాము చెప్పవలసిన పాఠాన్ని క్షుణ్ణంగా అధ్యనం చేసి ఆ సబ్జెక్టుకు,సంబంధించి వచ్చే ప్రశ్నలకు కూడా ఉదాహరణల రూపంలో చెప్పే విధంగా తయారయ్యేవారంటే ప్రశ్నల కున్న గొప్పదనమే మరి !

ఏదో ప్రశ్న అడగాలి కాబట్టి అడగటం,ఏదో ప్రశ్న వేయాలి కాబట్టి వేయటం రెండూ సరైన విధాలు కావు. ప్రశ్న అంటేనే అవగాహన పెంచుకోవాటానికి అభివృద్ధి చెందటానికి అనేది మరువద్దు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో తరగతి గదుల్లో విద్యార్థులు చెప్పింది వినటమే తప్ప ప్రశ్నించటం అనే విధానం తగ్గిపోతోంది. ఫార్మా,ఇంజినీరింగ్,మార్కెటింగ్, వైద్యం, వృత్తి విద్యా సంబంధమైన అనేక రంగాలలో ఈ పరిస్థితి కొనసాగుతూనే వుంది. దీనివలన ఆత్మవిశ్వాసంతో కదపాల్సిన అడుగులు తడబడుతున్నాయి. దీనివలన పేరుకి డిగ్రీ పట్టలు,మార్కుల సర్టిఫికెట్స్ వున్నా కూడా బతుకు భారోసాకు కావాల్సిన పునాదులు లేకపోవటం చేత చదువులు పూర్తి చేసుకున్నాక కూడా మెదడు నిండా ప్రశ్నల తోనే విద్యార్థులు బయటకు వస్తున్నారనేది కాదనలేని సత్యం! ఈ కారణం వల్లే చేతికి రావాల్సిన అవకాశాలు నైపుణ్యాలు కొరవడి చేజారి పోతున్నాయి. అందుకే జ్ఞానం పెంచుకోవాల్సిన సమయం లోనే ప్రతి ఒక్కరు విజ్ఞానం పెంచుకోవటానికి కృషిచేయాలి. ఎందుకంటె సమయం చాలా చాలా విలువైనదీ.

ఏమిటి?ఎందుకు?ఎప్పుడు?ఎలా?అనే ప్రశ్నల పునాది పైనే ప్రపంచ అభివృద్ధి కొనసాగుతోంది. అందుకే ప్రశ్నించటం ఎలా ?ప్రశ్నలు అడగటం ఎలా? మరియు ప్రశ్నించటం వలన వుపయోగాలేమిటి తో కూడా పరిశీలిద్దాం!

## ప్రశ్నలు అడగటం ఎలా? ఎందుకు?

✓ తరగతి గదుల్లో వినే ఏ పాఠ్యాంశమైనా శ్రద్ధగా వినటం,వాటికి సంభందించిన సందేహాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలి.

✓ పాఠాలను సాధన చేసే ప్రతి సందర్భంలో వచ్చే సందేహాలను ఖచ్చితంగా మరుసటి రోజు అడిగి తెలుసుకోవాలి. దానికై సందేహాలను గుర్తు కోసం ఒక కాగితం పైన వ్రాసుకుంటే అడగవలసిన ప్రశ్నల వివరాలు గుర్తులో ఉంటాయి.

✓ ఏ పాఠానికి సంబంధించిన ప్రశ్నైనా అడిగే విషయంలో స్పష్టత వుండాలి అందుకే నోటి ద్వారా అడిగే విషయంలో తత్తరపాటు లేకుండా సందేహాన్ని కాగితం పై వ్రాసుకుంటే మంచిది

✓ ప్రశ్నఏభాషలోఅడిగినా కూడా అది అందరికి అర్ధమయ్యే రీతిలో వుండాలి. దీనివలన ఇతరులకు ఇదే ప్రశ్న అడగాలనుకుంటే వారికి కూడా సమాధానం దొరుకుతుంది.

✓ ప్రశ్న వేయటం కోసం విషయ సంబంధం లేని ప్రశ్నలు అడగరాదు. ప్రశ్న వేయటం అంటే అవగాహన మరియు జ్ఞానం పెంచుకోవటానికి అనేది గుర్తుంచుకోవాలి.

✓ ప్రశ్న వేయటం అంటేనే సబ్జక్ట్స్ పైన అవగాహన పెంచుకోవటం అందుకనే ప్రశ్న ద్వారా వచ్చే సమాధానం గుర్తు కోసం వ్రాసుకోవటం తప్పనిసరి !

✓ ప్రశ్నలు అడగటం వలన మన అవగాహన పెరగటమే కాదు ఉపాధ్యాయులు కూడా ఎప్పుడికప్పుడు కొత్త విషయాలతో మీకు సమాధానాలు చెప్పే విధంగా సంసిద్ధులై వుంటారు.

## ప్రశ్నలు వేయటం ఎందుకోసం? దేనికోసం?

➢ ఉపాధ్యాయులు పాఠం చెప్పిన తర్వాత విద్యార్థులకు అర్థమైనదా లేదా అని తెలుసుకోవటం కోసం మధ్య మధ్యలో ప్రశ్నల రూపం లో పరిక్షిస్తుంటారు ఇది మన మంచికేనని గుర్తుంచుకోండి. దీనివలన వినే శ్రద్ధ, జాగ్రత్త మనలో పెరుగుతుంది.

➢ ఉపాధ్యాయులు వేసే ప్రశ్నలు చెప్పిన సబ్జెక్టు పైన మన అవగాహన పెరిగిందా లేదా అని తెలుసుకోవతానికేనని మన అభివృద్ధికే నని గుర్తుంచుకోండి.అంతే కాని మనల్లేదో అవమానించటానికనే భావన మనసులోకి రానీయవద్దు.

➢ ప్రశ్నలు వేయటం వలన మనం ఎక్కడ వెనుకబడి ఉన్నామో ఉపాధ్యాయుడు అర్థం చేసికొని తిరిగి ఆ సబ్జెక్టు పట్ల మనలో స్పష్టమైన అవగాహన పెంచే ప్రయత్నాలు జరగవచ్చు.


➢ ప్రశ్నలు వేయటం వలన అవగాహనే కాదు భయం బెరుకు పోయి నలుగురిలో మాట్లాడే ధైర్యం ఏర్పడుతుంది.అందుకనే ఉపాధ్యాయులు ఈ విషయాన్ని కూడా ధ్రుష్టిలో ఉంచుకొని ప్రశ్నలు అడుగుతుంటారు.

## ప్రశ్నలు వేయటం మరియు అడగటం వలన ఉపయోగాలు

- ప్రశ్నలు వేయటం లేదా అడిగిన్చుకోవటం వలన విద్యార్థులలో భయం బెరుకు పోవటమే కాదు విద్యార్థి మరియు ఉపాధ్యాయునికి మధ్య పరస్పర అవగాహన చక్కటి సంబంధ బాంధవ్యాలు ఏర్పడతాయి.
- కొత్త విషయాలు తెలిసికుంటున్నామనే,ఆనందం భవిష్యత్లో ఇంకా ఎన్నో విషయాలునేర్వగలమనే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.
- ప్రశ్నవలన విషయాన్నిసమగ్రంగా తెలుసుకునే అవకాశం మరియు సమర్థతతో సమస్యలను ఎదుర్కొనే అవకాశముంటుంది
- మన పైన మనకు జీవితంలో అనుకున్న స్థాయిలో ఎదగ గలమనే భరోసా ఏర్పడుతుంది. అంతేకాదు మన అడుగులు ఖచ్చితంగా పురోగమనం వైపే పడతాయి కూడా!

ఇక ముగింపుగా ప్రశ్నించటం, ప్రశ్నించబడటం అవమానం కాదు అధికారం అంతకంటే కాదు. ఇది ప్రతి మనిషి జీవితంలో తెలియని విషయాల పట్ల తెలుసుకునే అవగాహనే!మనల్ని మనం తీర్చి దిద్దుకుంటూ నూతన ఆలోచనలతో కొత్త ఆవిష్కరణల కోసం అభివృద్ధి వైపు వేసే ఒక అడుగు,అందుకే ఈ ప్రశ్నల ప్రయాణంలో ప్రగతికి మార్గాలు తెరుద్దాం!

❖❖❖❖❖


SMG Stone
SMG Stone pty ltd.
ఉగాది
శుభాకాంక్షలు
Web: http://www.smgstone.com.au
Phone : +61 2 9708 5566
Mobile : +61 418 696 672
Email: info@smgstone.com.au
STONE WITH LIFE
FOR STYLE AND ELEGANCE
FOR INDOORS AND OUTDOORS
Welcome to SMG Stone Pty Ltd . SMG Stone, based in Sydney, is committed to bring the nature to your homes from around the world. Established in 1992, SMG gained expertise in selecting, procuring and supplying natural stone from around the world. SMG has a huge selection of surfacing options for paving, building facades, lobbies, vanities, staircases and landscaping features. We are direct importers and wholesale distributors of quality natural stones such as granite, marble, slate, sandstones, cobble and the engineered stones in slab form for use in the manufacture of kitchen and vanity bench tops as well as other building uses.
Based in Sydney Australia with warehouses in Sydney and Melbourne, we are one of the reputed suppliers of an exclusive range of world class marble stone, granite and other natural stones. We import natural stone from around the world.
At SMG Stone Pty Ltd (SMG) we have the finest and largest product range. Our Sydney warehouse contain over 50,000sqm of natural stone. We have streamlined the supply chain for your convenience. We aim to achieve 100% client satisfaction by delivering a beautiful product with the highest quality and most importantly, with the right price. As project suppliers, we are able to procure natural stone according to your own specifications.
Specialized in the supply of natural stone products for hospitality, multi-family residential dwellings and institutional projects.
BRING NATURE TO HOMES
Designed by DSLRCREW

తెలుగు బడి

Telugu Badi

# తెలుగు బడికి ఆహ్వానం

## Welcome to Telugu Language School.

| We provide: | |
|---|---|
| ➢ Caring teachers<br>➢ Personal attention | ➢ Attractive learning activities<br>➢ Outcomes based teaching |

**A great opportunity for your child to learn Telugu.**

Enrol in your nearest school today for 2019 starting on Sun, 3-Feb-2019.

| | | |
|---|---|---|
| **Our Schools:** | Strathfield South PS | Eastwood PS |
| | Hambledon PS (Quakers Hill) | Hornsby South PS |
| | Darcy Rd PS (Wentworthville) | Holsworthy PS |


**When:** Every Sunday from 10 am to 12 noon (during school terms)

For details,
Visit: www.sydneytelugu.org
Call: 0402 169 963
Email: school@sydneytelugu.org




తెలుగు అసోసియేషన్ సిడ్నీ





# Kameswari



Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are end times and Varjyam is start and end times in Australian Eastern Standard Time.

## MAY 2019

శ్రీ వికారి సంవత్సర

చైత్ర బ ద్వాదశి to వైశాఖ బ ద్వాదశి

Su – Suddha Ba – Bahula/Krishna
Va – Varjyam R – Raahu Kaalam
Full – Thidhi or Nakshtra spread over midnight to midnight (24 hrs).
Times applicable in NSW ACT VIC.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **SUN**<br>R - 16:30 to 18:30 | **Sydney**<br>Sun Rise Set<br>1 6:30 17:13<br>8 6:35 17:07<br>15 6:40 17:01<br>22 6:45 16:57<br>29 6::50 16:54 | **5 ●**<br>బ అమావాస్య 8:46<br>భరణి 20:56<br>వ 6:11 to 7:49 | **12**<br>శు సప్తమి 0:13<br>శు అష్టమి 22:06<br>ఆశ్లేష 16:22<br>వ 5:48 to 7:18 | **19●**<br>శు పూర్ణిమ 7:04<br>విశాఖ 6:50<br>వ 10:48 to 12:23 | **26**<br>బ సప్తమి 13:16<br>ధనిష్ఠ 17:43<br>వర్జ్యం లేదు |
| **MON**<br>R - 7:30 to 9:30 | **Melbourne**<br>Sun Rise Set<br>1 7:01 17:32<br>8 7:08 17:24<br>15 7:14 17:18<br>22 7:19 17:13<br>29 7:25 17:09 | **6 వైశాఖం**<br>శు పాడ్యమి 8:26<br>కృత్తిక 21:04<br>వ 9:00 to 10:37 | **13**<br>శు నవమి 19:51<br>మఖ 15:00<br>వ 3:41 to 5:12<br>వ 22:28 to 23:58 | **20**<br>బ పాడ్యమి 6:07<br>అనూరాధ 6:34<br>వ 12:15 to 13:52 | **27**<br>బ అష్టమి 15:42<br>శతభిషం 20:37 వ 1:47 to3:35 |
| **TUE**<br>R - 15:00 to 16:30 | **పండుగలు/శలవలు**<br>9– శంకర జయంతి<br>18– బుద్ధ పూర్ణిమ | **· 7**<br>శు విదియ 7:43<br>రోహిణి 20:58<br>వ 13:00 to 14:36 | **14**<br>శు దశమి 17:30<br>పుబ్బ 13:24<br>వ 20:06 to 21:36 | **21**<br>బ విదియ 5:45<br>జ్యేష్ఠ 6:55<br>వర్జ్యం లేదు | **28**<br>బ నవమి 17:51<br>పూర్వాభద్ర 23:27<br>వ 3:47 to 5:34 |
| **WED**<br>R - 12:00 to 13:30 | **1 చైత్రం**<br>బ ఏకాదశి 4:41<br>పూర్వాభద్ర 15:23<br>వర్జ్యం లేదు | **8**<br>శు తదియ 6:42<br>మృగశిర 20:27<br>వ 2:27 to 4:01 | **15**<br>శు ఏకాదశి 15:00<br>ఉత్తర 11:45<br>వ 19:37 to 21:07 | **22**<br>బ తదియ 6:09<br>మూల 8:03<br>వ 6:23 to 8:03<br>వ 18:19 to 20:02 | **29**<br>బ దశమి 19:45<br>ఉత్తరాభద్ర పూర్తి<br>వ 9:58 to 11:44 |
| **THU**<br>R - 13:30 to 15:00 | **2**<br>బ ద్వాదశి 6:33<br>ఉత్తరాభద్ర 17:31<br>వ 1:51 to 3:35 | **9**<br>శు చవితి 5:19<br>ఆరుద్ర 19:42<br>వ 4:35 to 6:08 | **16**<br>శు ద్వాదశి 12:39<br>హస్త 10:14<br>వ 17:44 to 19:14 | **23**<br>బ చవితి 7:10<br>పూర్వాషాఢ 9:44<br>వ 18:29 to 20:14 | **30**<br>బ ఏకాదశి 21:02<br>ఉత్తరాభద్ర 1:45<br>వ 14:38 to 16:21 |
| **FRI**<br>R - 10:30 to 12:00 | **3**<br>బ త్రయోదశి 7:48<br>రేవతి 19:08<br>వ 6:20 to 8:02 | **10**<br>శు పంచమి 3:50<br>పునర్వసు 18:51<br>వ 7:17 to 8:49 | **17**<br>శు త్రయోదశి 10:27<br>చిత్ర 8:45<br>వ 14:04 to 15:35 | **24**<br>బ పంచమి 8:46<br>ఉత్తరాషాఢ 12:00<br>వ 16:28 to 18:15 | **31**<br>బ ద్వాదశి 21:45<br>రేవతి 3:30<br>వర్జ్యం లేదు |
| **SAT**<br>R - 09:00 to 10:30 | **4**<br>బ చతుర్దశి 8:32<br>అశ్వని20:21<br>వ 16:09 to 17:50 | **11**<br>శు షష్ఠి 2:03<br>పుష్యమి 17:42<br>వ 2:28 to 4:00 | **18**<br>శు చతుర్దశి 8:37<br>స్వాతి 7:32<br>వ 12:58 to 14:31 | **25**<br>బ షష్ఠి 10:53<br>శ్రవణం 14:48<br>వ 19:17 to 21:04 | |

Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)

ARA VAULTS

SAFE DEPOSIT BOXES

SECURE YOUR VALUABLES

BULLION JEWELLERY DOCUMENTS DATA CURRENCY

WESTERN SYDNEY'S

# MOST SECURE SAFE DEPOSIT BOXES

## OWNED & OPERATED BY INDUSTRY EXPERTS

Our private, state-of-the-art vault is equipped with multiple layers of advanced electronic security, providing our members with both world-class security and peace of mind. Visit ARA Vaults today to learn how we can provide the most secure storage for your valuables.



**PH: 02 8326 7907**

aravaults.com.au

# Apex Dental Centre

Gentle, caring, quality dentistry



FREE Initial Consultation*

- ✓ General & preventative care
- ✓ Complete family care
- ✓ Cosmetic dentistry
- ✓ Gum disease and bad breath
- ✓ Crowns & Bridges
- ✓ Implants
- ✓ Full and partial dentures

** For non health fund members and no gap for health fund members.*

*We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists*

## FOUR CONVENIENT LOCATIONS

| BAULKHAM HILLS | LIVERPOOL | QUAKERS HILL | WENTWORTHVILLE |
|---|---|---|---|
| Suite 110, 10 Century Cct | Suite 4,61 Moore St | 206 Farnham Rd | 31/15-17 Lane St |
| Tel: 8850 4525 | Tel: 9602 7815 | Tel: 9626 5553 | Tel: 98964949 |

**CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL**

**www.apexdentalcentre.com.au**

WESTMEAD
DOCTORS

**GENERAL PRACTICE**

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs



**ALLIED HEALTH**

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

**SPECIALISTS**

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

**ONSITE PATHOLOGY**

**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

# BRAND NEW MELBOURNE CBD & SOUTHBANK APARTMENTS

**1, 2 & 3 beds from $489,000* (Off-the-plan)**




Walk to Melbourne city centre, Arts Precinct, shopping, cafes, restaurants, parks, transport & more.

Easy Access to RMIT & Melbourne University.

Exclusive resident facilities: Indoor pool, gym, terrace courtyard, BBQ, concierge & more.

✔ **Low Owners Corporation Fees (Strata Fees)**

BUY DIRECT *from* AUSTRALIAN OWNED DEVELOPER

**INSPECT IN SYDNEY OFFICE BY APPOINTMENT:**

**299 Elizabeth Street, Sydney**

**1800 44 55 20**

Multilingual staff available, many Indian languages spoken

**centralequity.com.au**

CENTRAL EQUITY 30TH YEAR CELEBRATION

AWARD WINNING MELBOURNE DEVELOPER

*OVER 75 PROJECTS DELIVERED AS PROMISED*

*Price as at 28/6/2018 until sold.